12. 11. 44

4

Reg. No. 1118.

విడిపత్రిక ఒకఆణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 11-11-1944 No 181

విశ్వబ్రాహ్మణులకు విజ్ఞాపన

మా పౌన్ మార్కు పారిన వజ్రములను మీ పూరి వ్యాపారులవద్ద పరీక్షించి చూచినారా? లేనిచో నేటికే పరీక్షించుడు.

వజ్రములు సమానమైనవి. తయారించువారు:—

టి. ఎన్. తంగవేలుపిళ్ళ & జ. కే. సుందరరాజన్.

బిగ్ బజారు: షరాఫ్ వ్యాపారులు: తిరుచినాపల్లి:

'భారతదేశ క్షేమానికి మీరు జీవించి యుండడం అవసరం'

ఉపవాసం జరుపవద్దని గాంధికి సర్ సప్రూ విజ్ఞప్తి

రాజకీయ ఆర్థికపునర్నిర్మాణానికి గాంధిగారే తగినవారు

వార్ధాగంజ్, నవం 10: నిన్నటిదినం తేజ్ బహాదూర్ సప్రూ మాట్లాడినప్పుడు గాంధీజీతో ఉపవాసము చేయవద్దనీ, భారతక్షేమానికి వారు జీవించియుండవలసి అవసరమనియూ రాజకీయాలలోనూ ఆర్థిక విషయాలలోనూ నిర్మాణకార్యక్రమానికి పాటుపడ వలసిందనీ అందు వారు (గాంధీజీ) ఒక్కరే తగిన వారు అనినీ విజ్ఞప్తి గావించినట్లు తెలుస్తున్నది.

ఇంకా ఈ నాటి రాజకీయపరిస్థితు లన్నింటినీ గాంధీజీతో ఆయన మాట లాడినట్లున్నూ తెలుస్తూ ఉంది. ఆ మాటలాడేటప్పుడు బిర్లాయున్నూ ఉన్నాడు.

తేజబహదూర్ డా॥ పట్టాభి మహమ్మదును కలుసుకొని మాట్లాడినట్లున్నూ తెలుస్తున్నది.

సర్ తేజబహదూరు సప్రూగారు నేడు వార్ధాకు వచ్చేసిరి. స్టేషనువద్ద దేవదాసు గాంధీగారు సప్రూగారిని కలుసుకొన్నారు. ఆవటికండి సప్రూగారు వెంటనే సేగ్రామమునకు వెళ్లిరి. నేడు పగలు మహాత్ముని తో 2 గం॥ లసేపు సంభాషించారు తిరిగి నేటిరాత్రి కూడా కలిసికొని మాట్లాడుతారు.

డాక్టరు పట్టాభి మహమ్మదుగారు తిరిగి మరొకసారి నేటి సాయంకాలం మహాత్మునితో మాట్లాడిరి, సరోజనీ నాయుడు గారు కూడా ఇక్కడనే ఉన్నారు. అందువల్ల సరోజనీ నాయుడుగారితో కూడా మాట్లాడిరి.

డాక్టరు జీవరాజ్ మెహతాగారు నిన్న గాంధి మహాత్మునితో సంభాషించిరి. కస్తూరిబాయి స్మారకనిధికి ప్రజలకు కావలసిన వైద్య సహాయము చేయుటకై నిధి నియోగించే విషయమై మాట్లాడిరి. డాక్టరు మెహతాగారు నిన్నరాత్రి మద్రాసుకు బయలుదేరి వెళ్లారు. వచ్చేవారం తిరిగి వార్ధాకు వచ్చి తిరిగి గాంధి మహాత్మునితో కొన్ని విషయాలు చర్చిస్తారు.

రూజ్‌వెల్టు విజయం: చర్చిలు సంతోషం

త్వరలో చర్చిల్, స్టాలిన్, రూజ్‌వెల్టు సమావేశం

లండను, నవంబరు 9: నేటిదినం లండనులో మేయరువిందు సందర్భమున చర్చిలుగారు పన్యసిస్తూ అమెరికా అధ్యక్షపోటీయందు రూజ్‌వెల్టువిజయం గాంచినందులకు సంతోషాన్ని ప్రకటించిరి. త్వరలో నేమూడు పెద్దరాజ్యాల ప్రతినిధులసమావేశం జరగవలసిన సమయంవచ్చినదనిరి.

స్టాలిను ప్రసంగానికి జపాను ఆగ్రహం

న్యూయార్కు, నవంబరు 9: న్యూయార్కులో వినిపించిన జపాను రేడియోలో జపానువార్తాసంఘము యిలా ప్రకటించింది.

జపానుదేశము రుష్యాక్రమణ దండయాత్రలను సాగిస్తోందని మార్షలు స్టాలిను తన ప్రసంగంలో పల్కినందుకు జపానుప్రజలు నిర్ఘాంతపోయి, చాలా ఆగ్రహావేశులైనారు.

లండన్, నవంబరు 9: జర్మనీ క్షేత్రములో తూర్పువైపునా పడమటివైపునా మిత్రరాజ్యాలవారి సైనికదళాలు నిలచి ఉన్నవి. పోరాటము ఎంత తీవ్రముగా ఉంటుందో మనకు తెలుసును. ఈ సందర్భంలో మనం ఎన్నో బాధల ననుభవించాము. కాని ఒకటిమాత్రం చెప్పతాను. ఈ దౌర్జన్యాన్ని ప్రారంభించిన రాజ్యం ఎంత బాధ అనుభవింపవన్నదో దానిలో పరోక్షంకూడ మనం అనుభవించలేదనే చెప్పగలను. 1945 సంవత్సరములో మిత్రరాజ్యాలవారు జయిస్తారనీ యూరపులో శాంతిని సుస్థిరము చేస్తారనీ అనుకోడములో ఏ దోషమున్నూ లేదు. అయితే ఇట్లా అవుతుంది. అనుకోనివారున్నూ తమ శక్తియుక్తులను వృథాచేయరాదు.

త్రిరాజ్య సమావేశము మళ్లీ జరగవలెను. అలాంటి సమావేశమువల్ల మానవజాతికి సౌఖ్యము సులభముగా రావచ్చును. ఈ నాడు భూభాగానికి ప్రాప్తించిన మహాసంహారాన్ని అరికట్టవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుని ఎన్నికలలో రూజ్‌వెల్టు గెలచుటచే అటువంటి సమావేశము కావడానికి అవకాశాలు ఎక్కువయినవి. ఇందుకోసము మనగవర్నరువారు నాడు ఊపిరి బిగపట్టుకొని కూర్చున్నారు. ఇప్పుడు అది అయిపోయింది. పనికిమాలి వచ్చివేసింది.

డ్యూయీ ప్రశంస

అమెరికా ప్రెసిడెంటు ఎన్నికలను గురించి కొంచెము నేను చెప్పుతాను. ఉభయపక్షాలవారున్నూ యుద్ధాన్నే ప్రధానముగా యెంచుకొన్నారు. తమ తమ పక్షాలను క్రిందికి త్రోసివేసినారు. ఇందుకు ఆ ఉభయపక్షాలవారినీ మనము మెచ్చుకోవలెను. దేశహితము కోసము డెమోక్రాటిక్ సిద్ధాంతులు యెంత శక్తివంతముగా ఎంత స్వేచ్ఛగా పనిచేయగలవో అమెరికావారు రుజువుచేసినారు. అమెరికన్ రిపబ్లికన్ పార్టీలో బ్రిటిక్ శ్రేయము కోరేవారూ బ్రిటిషువారి మిత్రులూ అనేకమంది ఉన్నారు. అనేకలక్షలమంది మన మంచి కోరేవారు ఉభయ పార్టీలలోనూ ఉన్నారు. ఈ సంగతి బ్రిటనులో మన కందరకున్నూ తెలుసును. అమెరికావారు యెంతో పరమముగా ప్రవర్తించినారు. ఓడిపోయే సమయము వచ్చేసరికి గవర్నరు డ్యూయీ తన ఎదిరిని మెచ్చుకొన్నాడు. లోకకల్యాణ

2 వ పేజీ చూడుడు



స్పెషలు కోర్టులు పై హైకోర్టు తనిఖీ

విదేశాలలోని భారతీయుల హక్కుల రక్షణ

స్టేటు కౌన్సిలులో తీర్మానాలు

న్యూఢిల్లీ, నవంబరు 9. నేటిదినం స్టేటు కౌన్సిలుసభలో అనధికార సభ్యుల తీర్మానాలపై చర్చ జరిగెను. స్పెషలు ట్రిబ్యునల్సు హైకోర్టువారి తనిఖీక్రింద పనిచేయవలయునని యం. యస్ దళాలుగారు ప్రతిపాదించిన తీర్మానం చర్చజరిగిన పిమ్మట ఉపసంహరించుకోబడెను.

ప్రస్తుతం యుద్ధసేవలో యున్న భారత సైనికులజీతాలలో నంచిన్ని నెలనెలా మూడిట ఒకవంతు చొప్పున క్రమముగా బిగబట్టుకొంటూ, అలా చేరిన మొత్తాలను చిట్టచివర యుద్ధానంతరం ఆయావుద్యోగులకు మాసానికింత చొప్పున మూడేండ్లకు తక్కువకాకుండా మాసవారీ కంతులక్రింద చెల్లిస్తే బాగావుంటుందని గవర్నరు జనరలకు సిఫారసుచేస్తూ తాను ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, నేటి స్టేటుకౌన్సిలు సమావేశంలో, చర్చానంతరం, సర్ డేవిడ్ దేవదాసుగారు ఉపసంహరించుకొనిరి.

భారతీయ సోల్జర్ల జీతాలు ఈమధ్యనే రూ. 16 నుండి రూ. 18 కు పెంచబడినవనీ, ఆ పెంచిన 2 రూ. లను అదనపు జీతమునే పేరుతో, ప్రస్తుతం వారికి చెల్లించకుండా యుద్ధానంతరం మొత్తంగా చెల్లించే పద్ధతిమీద వారి ఖాతాలో జమకట్టుకొంటూ వున్నారనీ, అపలే చాలీచాలని జీతాలతో అఘోరిస్తూ వున్న తక్కువజీతగాండ్ల జీతాలనుండి మూడోవంతు మొత్తాలను బిగబట్టడం వారి విషయంలో మహాదారుణమనీ, 18 రూ॥ లు సంపాదిస్తున్న ఒకమనిషి దగ్గరనుంచి 6 రూ॥ లు దఖీమని లాక్కోవడం మీకు ధర్మంకాదనీ రక్షణశాఖాధ్యక్షుడైన సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు చెప్పారు.

బొగ్గుపరిశ్రమ

బొగ్గుపరిస్థితినిగురించి సక్రమమైన విచారణజరిపి, బొగ్గు ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి తగిన సాధనోపాయాలను—అవసరమయితే బలవంతపు సమ్మేళనాలూ, లేదా జాతీయీకరణాలతో దేనినీ—సూచించడానికి ఒక సంఘం నియమించమని గవర్నరు జనరలకు సిఫారసుచేస్తూ పండిత్ ఇమాంగారు ఒక తీర్మానం ప్రతిపాదించారు.

ఈపరిశ్రమను ప్రభుత్వమే స్వయంగా పట్టి పాంత యాజమాన్యంక్రింద చేతులారా నిర్వహించడం తనకు చాలా అభిమతమని పి. యస్. సప్రూగారన్నారు బలవంతపు సమ్మేళనలనేసరికి అభిప్రాయభేదాలవల్ల సత్ఫలితాలు వచ్చే బదులు సమ్మేళనలకు తాము ఒప్పుకోమన్నారు. బొగ్గుగనులలో కార్మికుల దుస్థితిని గురించి విచారిస్తూ, చాలీచాలని జీతభత్యాలే బొగ్గుగనులలో ఆడవాండ్లు పనిచేయడానికి మగవాండ్లు సమ్మతించుటకు ప్రబలకారణమని సప్రూగారు గట్టిగా చెప్పారు.

పండిత హెచ్. యన్. కుంజ్రూగారు తీర్మానాన్ని బలపరుస్తూ బొగ్గు ఉత్పత్తి ఇంత హీనంగా వుండడానికి ముఖ్యకారణం కార్మికులోపమేననీ, బొగ్గుగనులలోని కార్మికులకు చాలా తక్కువ కూలీలు ఇస్తూవున్నారనీ చెప్పారు.

సరఫరా శాఖ సభ్యుడైన సర్ ఎ రామస్వామి మొదలియారుగారు మాట్లాడుతూ బొగ్గుగనులలో కార్మికపరిస్థితులను అభివృద్ధి పరచడానికి బాగా సావకాశమున్నదని ఒప్పుకొనిరి. బొగ్గు ఉత్పత్తి ఇంత హీనంగా వుండడానికి ముఖ్యాతిముఖ్యకారణం అవసరమైన పరికర సామగ్రి తగినంత లేకపోవడమేనని నిరూపించారు. ఈలోటు తీర్చడానికి ప్రభుత్వంవారు సాధ్యమైనంత సుట్టుకు పాటుపడుతూనే వున్నారని కూడా చెప్పారు.

తీర్మానాన్ని వోటుకుపెట్టారు. కా॥

3 పేజీ చూడుడు

అంతర్జాతీయ వర్తక వ్యాపారమహాసభ

రూజువెల్టు సందేశం

న్యూయార్కు, నవంబరు 9: అంతర్జాతీయ వర్తకవ్యాపార మహాసభ యొకటి అమెరికా సంయుక్త రాష్ట్రములలో న్యూయార్కు పరగణాలోని రై అను ఊరిలో నేడు సమావేశమైనది. ఇంత పెద్ద అంతర్జాతీయ వర్తకవ్యాపారసభ ఇదివరకెన్నడు జరిగియుండలేదు. 51 రాజ్యాల ప్రతినిధులుసభకువచ్చారు. యుద్ధానంతరం ఆయాదేశాల ఆర్థికాభివృద్ధికై ఆయాదేశాల ప్రభుత్వాలు కొన్ని ప్రణాళికలను తయారు చేస్తున్నాయి. యుద్ధానంతర ఆర్థికాభివృద్ధికి వర్తక వ్యాపారములు ఏరీతిగా వృద్ధిపొందవలెనో ఈసభలో సమావేశమైనప్రతినిధులు చర్చిస్తారు. భిన్న రాజ్యాల మధ్య ద్రవ్యమారకపు ప్రమాణములు యెట్లుండవలెనో, వివిధ రాజ్యాల వ్యాపార విధానము లెట్లుండవలెనో, రవాణా సౌకర్యము లెట్లుండవలెనో, ముడిసరకులు ఆహారపదార్థములు ఏ దేశంలో యెంత ఉత్పత్తి యగునో, ఫ్యాక్టరీ పరిశ్రమల యభివృద్ధి కొత్త ప్రాంతాలలో యెంతవరకు జరగవలెనో ఈవిషయములు ఆసభలో చర్చిస్తారు ఈసభ కార్యక్రమమునుగూర్చి ఒక పెద్ద మనిషి యిలా అన్నాడు

భిన్నరాజ్యాలవారికి ఏ అంతర్జాతీయ వ్యాపారంలో పొత్తు కలియక పోవుటల్ల యీ యుద్ధాలు సంభవిస్తున్నాయో ఆముఖ్యమైన 8 విషయాలు ఈసభలో చర్చింపబడును.

సభకు రూజువెల్టు సందేశం

ఈసభకు అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టు ఈక్రింది సందేశమును పంపించాడు. యుద్ధానంతరం జరగబోవుటంటి అంతర్జాతీయ వ్యాపారం స్వప్రయోజనమును లేకుండా జరగాలి. మితిమీరిన హెచ్చు తగ్గులు సంకర ప్రతిబంధకములు లేకుండా విరాటకంగా స్వేచ్ఛగా జరగాలి అన్ని రాజ్యాల ప్రతినిధులు సమావేశమై మర్యాదలేకుండా అన్ని వ్యవహారాలు మాట్లాడుకొనుటవల్ల అన్ని రాజ్యాలవారు పరస్పర సహాయం చేసికోగల్గుతారు. ఈ యుద్ధంవల్ల అపారంగా సంక్షోభమును పొందిన భిన్నత్వమైన బీదస్థితిలోనికి వచ్చిన రాజ్యాలను తిరిగి సుభిక్షమొనర్చుటకున్నూ, ప్రపంచశాంతి అభ్యుదయములకు అవసరమైన ఆర్థికసౌష్ఠవమును కల్పించుటకున్నూ యీ అంతర్జాతీయ వర్తకవ్యాపార సభ తప్పక తోడ్పడగలదు

రష్యనులు టిజానది దాటారు

లండను, నవం 9: రష్యనులు ఈశాన్య హంగరీలో టిజానదిని కొన్ని చోట్లలో దాటగలిగి టిజాపు 15 మైళ్లు ఆవలగా బుడాపెస్టు మిస్కోలెజ్ రైల్వేమార్గాన మెజోకోవిసీ ప్రాంతంవరకు పురోగమించి యున్నారని జర్మన్ ఓఫన్సివ్ వార్తాసంఘం తెలుపుచున్నది. ఇక్కడ జర్మనులు తిరుగుబాటులమీదా రష్యన్లు పురోగమనం అవబడెననియు యింకా పోరాటం తీవ్రంగా సాగుచున్నదనియు అదేవార్త తెలిపెను.

డాన్యూబు తూర్పు తీరాన బుడాపెస్టులో నుండే మగ్గురు ఊరు ఖాళీచేయాలని ఉత్తరవు చేయబడెనని పై వార్తా సంఘం తెలియజేసెను.

రైలుప్రయాణాలు: ప్రయాణికులఇబ్బందులు

పత్రికా ప్రతినిధులతో రైల్వే మానేజరు సంభాషణ

చెన్నపురి, నవంబరు 10: ఎం. ఎస్. ఎం. రైల్వే మేనేజరు ఆర్. డి. శేషైయార్గారు ఇవాళ వారి భవనాల్లో పత్రికా ప్రతినిధుల సమావేశం జరిపారు. సమావేశం జరపటానికి ఇదే మొదలు యుద్ధానంతరం మూడవ తరగతి పెట్టెల్లో సౌకర్యాలు హెచ్చించటానికి ఆలోచిస్తున్నామనీ ప్రస్తుతం యుద్ధవల్ల ట్రాఫిక్ హెచ్చిపోయిందనీ 1939 నుంచి రైలు ఇంజను ఒక్కటీ కూడ దిగుమతికాలేదనీ 49 ఇంజన్లు బయటికి పంపరలసి వచ్చిందనీ మేనేజరు చెప్పాడు.

యుద్ధానికి పూర్వమే జాగ్రత్తపడి యుండవలసిందనగానిజమేనని ఇప్పుడు కొన్ని ఇంజన్లకు ఆర్డరు చెయ్యడమైందనీ అన్నారు. ముందే అమెరికానుంచి తెప్పించియుండవలసిందనగా అదే ఒక అభిప్రాయమున్నారు.

రైల్వే పరిపాలన

యుద్ధం ప్రారంభశాక పూర్వం 1938-39 సం॥ లో ఎం. ఎస్. ఎం. రైల్వే లైనమీద ఇరవై 3 కోటి 80 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణంచేశారు. యుద్ధకాలంలో 1943-44 లో మొత్తం 5 కోట్ల 20 లక్షల మంది ప్రయాణం చేశారు. అనగా ప్రయాణికులసంఖ్య అప్పటికీ ఇప్పటికీ 100 కి 50 వంతు హెచ్చింది గతసంవత్సరం 14 కోట్లు ఆదాయంవచ్చింది.

రైళ్లలో మిలిటరీవాళ్ల జబర్దస్తీ

ప్రయాణీకులపై మిలిటరీ జబర్దస్తీ హెచ్చుగా వున్నదనగా అది తమకు తెలుసునన్నాడు. మరికొన్ని పెట్టెలు వేసి ఇంకో ఇంజను తగిలించరాదా అని మా ప్రతినిధి సూచించగా పెట్టెల ఇంజన్లు తగినన్నిలేవనీ, యుద్ధంవచ్చాక వాడకం ఎక్కువా, దిగుమతి లేకపోవటం జరిగిందనీ, ఇప్పుడు వారానికి రెండు మిలిటరీ స్పెషల్ రైళ్లు నడవడంవల్ల మిలిటరీవాళ్ల ఇబ్బంది కొంత తగ్గచ్చునన్నారు.

మద్రాసునుంచి వాత్తేరుదాకా భోజనశాలలలో అన్నం అధ్వాన్నమైందనగా అందుకు విచారిస్తూ ఆ విషయం శ్రద్ధ తీసుకుంటా మన్నారు.

సంతమావులూరు ప్రమాదం

యుద్ధకాలంలో పెద్ద ప్రమాదా లెన్ని జరిగినవనీ, అట్టి ప్రమాదములు తొలగించటానికి అధికారులు ఏమి చర్యలైకొన్నారనీ మా ప్రతినిధి అడుగగా సంతమావులూరు వద్ద జరిగిన ప్రమాదం పెద్దదనీ, అట్టి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలోనే వున్నారని అన్నారు.

"ఈ ప్రభుత్వం పోతేనే, ఆహారసమస్యా పరిష్కారం"

కేంద్రశాసనసభలో భూలాభాయి దేశాయి ప్రసంగం

వ్యవసాయదార్లకు సబ్సిడీలుఇచ్చే ఆలోచన: ఆచార్య రంగాగారి సవరణ నెగ్గింది

న్యూఢిల్లీ, నవంబరు 9: కేంద్ర అసెంబ్లీసభలో నేటిదినం భారతదేశ ఆహార పరిస్థితిపై చర్చముగిసింది. ఆహార శాఖాసభ్యుడు సర్ జె. పి. శ్రీవాస్తవగారి ప్రతిపాదనపై వచ్చిన రెండు సవరణలను సభ ఆమోదించింది.

ఈ సవరణలలో ఒకటి: మిసులు, తక్కువ ప్రాంతాలకు ఆహారధాన్యాల నేకరణవిషయంలోను, పంపిణీ విషయంలోనూ ఇప్పుడున్నదే పద్ధతి ఏమాత్రం లేదనీ, ధాన్యదారులకు సౌకర్యాలు ఇప్పుడు వున్నవి చాలవనీ, వున్నవి సకాలంలో అక్కరకు రావడంలేదనీ, ధాన్యదారులు బీద ప్రజాబాహుళ్యానికి అందుబాటులో లేవనీ, ధాన్య సేకరణ ఉద్యోగులలో లంచగొండితనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ పటాన్ ఇసాక్ సెయిత్‌గారు చేసిన ప్రతిపాదన, అనుకూలంగా 61 వోట్లూ, ప్రతికూలంగా 45 వోటూ వచ్చి ఈ సవరణ నెగ్గింది. కాంగ్రెస్ సభ్యులు, ముస్లింలీగ్ సభ్యులు, నేషనలిస్టు పార్టీ సభ్యులు దీనికి అనుకూలంగా వోట్లు ఇచ్చారు.

ఇక, రెండో ప్రతిపాదన ఆచార్య గోగినేని రంగాగారు ప్రతిపాదించింది ప్రస్తుతం అమలులోవున్న ధాన్యంధరలు వ్యవసాయదార్లకు ఏమాత్రం గిట్టుబాటుగా లేవనీ, ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వకపోతున్నందువల్ల దేశంలో ఆహారపదార్థాలను ఉత్పత్తి చేసే వ్యవసాయదార్లు, వినియోగిచే కన్సూమర్లు కూడా బాగా దెబ్బతింటున్నారని రంగాగారు ప్రతిపాదించారు. దీనికి అనుకూలంగా 58 వోట్లూ, ప్రతికూలంగా 46 వోట్లూ వచ్చినవి.

మిగతా మూడు సవరణలూ ఒకదాన్ని ఉపసంహరించుకోవడము, తిరస్కరించడమూ జరిగింది

ఆగస్టు అల్లరులు

ఆగస్టు అల్లరులగల ఎన్ని స్టేషనుతగలబడ్డవనీ మా ప్రతినిధి అడగ్గా వివరాలు చెప్పకపోవటం గతాన్ని మరచిపోవటమనుచిదనీ, చెప్పాలంటే కావలసినంత నష్టం జరిగిందనీ అన్నారు.

కలకత్తా మెయిల్

కలకత్తా మెయిల్ని సాయుధ్రమద్రాసులో ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం కొంచెం ఆలస్యంగా బయలుదేరనివ్వరాదా అనగా పగటిపూట యిబ్బందివల్ల ఇంతకన్న ఆలస్యంగల్లపడదనీ, స్పీడు మటుకు కొంత హెచ్చింప సాధ్యమనీ అన్నారు.

లంచాల కేసులు

అధికారుల దృష్టికి లంచాల కేసులు ఎన్నివచ్చినవని మా ప్రతినిధి అడుగగా గత యుద్ధముతో పోల్చినపుడు ఇప్పుడు చాలా తక్కువని చెప్పారు. ఖండితంగా కేసుల సంఖ్య చెప్పరాదన్నారు.

అల్పాహార విందుతో సమావేశం ముగిసింది.

చక్కెర వివరాలు

1930-31 లో కంటే భారతదేశంలో ప్రస్తుతం పరిధాన్య ఉత్పత్తి తగ్గిపోయిందని అంకెలద్వారా రుజువు చేయగలనని అబ్దుల్ క్వాయంగారు అన్నారు. 1930 31 లో 8 కోట్ల 21 లక్షల టన్నుల బియ్యం తయారైందనీ, గత సంవత్సరం 8 కోట్ల 5 లక్షల టన్నుల బియ్యం మాత్రమే తయారైందనీ అబ్దుల్ క్వాయంగారు అన్నారు.

మీరు చెబుతున్నది బర్మానుంచి వచ్చిన బియ్యంకూడా కలుపుకొనే అయినప్పటికీ ఏమి తన్యత్యాసం వుందనా క్వాయంగారు సమాధానం చెప్పారు.

తాము సేకరించిన వివరాలన్నిటినీ బట్టి భారత దేశం ఆహారపరిస్థితి విషయంలో స్వయంపోషకం కాదని ప్రభుత్వంవారు సుఖంగా గ్రహించడానికి వీలున్నదనీ, ఐనప్పటికీ బెంగాలు మొదలైనచోట్ల అన్నం లేక ఘోరమైన క్షామాదులు సంభవించవనీ కూడా అబ్దుల్ క్వాయంగారు ఖండితంగా చెప్పారు.

దేశంలో ఏయేకాల ఆహారధాన్యాలు ఉత్పత్తి కావాలో ఏయే పైత కింద ఎంతభూమి సాగవాలో నిర్ణయించడానికి ఒక ప్లానింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ సూచించారు.

సర్ జహాంగీరుగారు

మిసులు ప్రాంతంగాని, తక్కువప్రాంతంగాని ఏదైనప్పటికీ, ప్రజలందరికీ ఆహారపదార్థాలను సరిసమానంగా రేషనింగ్ యివ్వడం అవసరమని సర్ కొవాస్జీ జహాంగీర్‌గారు వాదించారు. వీరు యీక్రింది ముఖ్యవిషయాలను సూచించారు: "భారతదేశ ప్రజలందరూ జీవించడం అవసరమనే విషయాన్ని మిసులు ప్రాంతాలలోని ప్రజలకు నచ్చచెప్పాలి. యుద్ధానికి పూర్వంకంటే 1943 లో 40 లక్షల టన్నుల బియ్యం దేశంలో యెక్కువగా తయారైనట్లు తైసన్‌గారి ప్రకటన స్పష్టపరుస్తున్నది. 40 లక్షల టన్నుల బియ్యం బర్మానుంచి సాలీనా దిగుమతి చేసుకున్న సరుకు పడిపోయిన్నమాట. అప్పుడు ఈ 40 లక్షల టన్నుల బియ్యాన్ని రేషనింగ్ అమలు జరుగుతున్న మండలాలకు యెందుకు పంపలేదు నా ప్రశ్న. ప్రజలు యెందుకు అన్నంలేక మాడిపోవలసి వచ్చింది?"

ఆహారధాన్య సంఖ్యాశాస్త్రవిభాగపు డైరెక్టర్ డా॥ వి. కె. ఆర్. వి రావుగారు తమ తొలిప్రసంగంలో ఇలా తెలియజేశారు: "ఆహారధాన్య పంపిణీ విషయంలో గాని, తదితర విషయాలలోగాని ఏవైనా ఫిర్యాదులుంటే విచారించడానికి ఆహారశాఖకు ఎట్టిఅభ్యంతరమూ లేదు."

లాల్చంద్ నవల్‌రాయ్: ఆహారశాఖా సభ్యుడికే నేనొక ఫిర్యాదుచేస్తే అందుకు సమాధానమే రాలేదు.

డా॥ రావు: "వ్యవసాయదారుడికి ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ఆర్థికసహాయం చేయాలనే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇది చాలాక్లిష్టతలతో కూడిన విషయమైనందున విలంబనం జరుగుతున్నది. ఈ ఆర్థికసహాయాన్ని పన్నుల ద్వారా రాబట్టడమా లేక అప్పుచేయడమా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పన్నుల ద్వారానే ఇవ్వవలసివస్తే, రైతుమీద ఆ భారం ఎంతవరకు పడకుండా చేయవచ్చు? ప్రభుత్వమే ఆహారధాన్యాన్ని మొత్తంగా కొనివేయాలన్నదే భారత ప్రభుత్వ ఆహారశాఖ విధానం. ఈ విధానాన్ని అమలుజరిపినట్లయితే, రైతుకు సబ్సిడీలు ఇచ్చే పద్ధతి ఆచరణలో పెట్టడానికి వీలవుతుంది. సబ్సిడీలను కన్సూమర్లకు ఇవ్వవలిస్తే, కొన్ని తరగతుల ప్రజలకే ఇవ్వాలా, లేక అందరికీఇవ్వాలా అన్న ప్రశ్న తప్పదు."

కొన్ని తరగతులవారికి మాత్రమే ఇవ్వాలని రంగాగారు అన్నారు.

డా॥ రావుగారు: "సబ్సిడీలవిషయాన్ని గురించి త్వరలోనే వివిధశాఖలకు చెందిన ప్రభుత్వ కమిటీ చర్చిస్తుంది సభ్యులుచేసిన సూచన లన్నిటినిగురించి కమిటీ తప్పక ఆలోచిస్తుంది."

అనంతమోహన్ దాస్‌గారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతు తనధాన్యాన్ని అమ్ముకునేసౌకర్యాన్నికలిగి చాలన్నారు: అధికాహారోత్పత్తి విధానంకింద పట్టణాలైనప్పటికీ, 60 లక్షలవరకు జనాభాకూడా పెరిగిందనీ, అస్సాంలోయలో 60 లక్షల బైగాల బంజరుభూమి సాగుకాకుండా వున్నదనీ, దీన్ని సాగుకింద చేసుకురావాలనీ సర్ జియావుద్దీన్ అహమ్మద్ అన్నాడు.

వేరుశనగ ఎగుమతి

వేరుశనగ ప్రజలకు ఉపాహారమనీ, దాన్ని ఎగుమతిచేయడం ప్రభుత్వానికి కూడా పనిఅనీ సుబేదార్ గాజీ అన్నారు.

నవాబ్జాదా లియాకత్ అలీఖాన్ (ముస్లిం లీగ్ ఉపనాయకుడు) భారతదేశంలో ఆహారపదార్థాల కరువు ఏర్పడడానికి బాధ్యతఅంతా బ్రిటిషుప్రజలదేననీ, ఏ ఏ ప్రాంతాలలో ఎంతెంత ఆహారపదార్థం వృథా అయిపోయిందీ ఆహారశాఖా సభ్యుడు ప్రచురించడం అవసరమనీ విమర్శించాడు.

అనేకవేల సంవత్సరాలనుంచి భారతీయులకు వ్యవసాయం ప్రధానవృత్తిగా వున్నదనీ, ధాన్యం విషయంలో ఎలా శ్రద్ధ

2 వ పేజీ చూడుడు

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "వైగనాలో" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మినుముల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ సాపులసు 1944 డిశెంబరు మొదలు 1945 మార్చి వరకు నాలుగు నెలలు మినుములు సప్లయి చేయుటకు సిటీలోని వర్తకులనుండి మాత్రమే దిగువ సంతకము చేసినవారిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము మినుములు సుమారు 250 టన్నులు సదరు మొత్తము పైన తెలిపిన నాలుగు మాసములలో మాసము 1 కి 62½ టన్నుల వంతున సమానముగా సప్లయి చేయవలెను.

సప్లయి చేయబడు మినుములు దిగువ తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీ సంవత్సరము పంటవి కావలెను. గింజలు ఒకే సైజులో వుండవలెను.

(b) వాటిలో మట్టిగడ్డలు రాళ్లు వగైరాలు వుండగూడదు.

(c) అవి బాగా ఎండబెట్టవలెను. వాటి తరువాత మట్టమధ్యాహ్నపు టెండలో 3 గంటలు యెండబెట్టి నపుడు కూడా వాటిలో 1% కంటె హెచ్చుగా తగ్గకూడదు.

(d) ముక్కిపోయి పురుగులు పట్టినవిగా వుండగూడదు.

రాయపురం రైల్వే స్టాటుకిపోకు ఉచితంగా డెలివరిచేయునట్లు, ఒక్కొక సికరం యిన్‌క్లియల్ మణుగుకు అమ్మకమువున్న, గోనెల ఖరీదు చేర్చి, నాలుగు నెలలకున్ను, ఒకే రేటు తెలియపరచవలెను.

సప్లయి చేయబడు మినుముల మచ్చు 2 పౌలకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా దిగువ సంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను 1944 నవంబరు 21 వ తేదీన మంగళవారం మ॥ 3 గంటలకు టెండరు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసుచేయబడును.

1944 నవంబరు 22 వ తేదీన టెండర్లు తెరవబడును. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకు రు 1000/-లు సెక్యూరిటీడిపాజిటు పెట్టవలెను. దీనికి వడ్డీలేదు.

తక్కువ టెండరును గాని మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత పైన సంతకము చేసినవారికి లేదు. అవసరమునకు కంట్రాక్టులో కొంత భాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 8—11—44.

FOOD CONTROLLER, M. & S. M. Railway.

నోటీసు

తిరుమలతిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తిరుమలవద్ద (టి. పి. యేరియా "రాధాకృష్ణ మిల్సు, కోయంబత్తూరు బాబు, ఏ. టి. పి.) ఒకనత్రమును కట్టుటకు దూట్లకేటుగా సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి అంచనా మొత్తము రు 62,000 లు. టెండర్లు 24-11-44 సాయి 5 గంటల వరకు తీసికొనబడి, 25-11-44 మ॥ 3 గంటలకు తెరవబడును. అంచనా మొత్తములో 5% మొత్తము ధరావతుగా ప్రతి టెండరుతోను పంపవలెను.

టెండరు షరతులు, ప్లానులు, వగైరాలు తిరుపతిలో దేవస్థానం సివిల్ యింజనీర్ ఆఫీసునందు పని దినములలో ఉదయం 12 గంటల నుండి సాయి 6 గంటలవరకు చూచుకొనవచ్చును.

(సం.) సి. రామస్వామిరెడ్డి, Treasurer-in-charge.

WANTED

NOBLE HIGH SCHOOL, Masulipatam, wanted immediately Maths. trained graduate—Telugu. Apply Principal.

వేలము నోటీసు

కాళీ పాలుడబ్బాలు, ఆహార పిండి డబ్బాలు, వాతపంచులు, యితర ప్రయోగింపబడు పలువిధములైన సామానులను యీనెల 13-వ తేదీ (13-11-44) సోమవారం సాయంత్రం 3 గంటలకు కె కిశాడ, సాల్ వేర్‌హౌసులో బహిరంగముగా మనస్సాక్షి అండి కంపనీవారు వేలం కియ్యబడును.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan (G. I. P. Rly.)

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక బ॥ ఏకాదశి 1944 సం॥నవంబరు 11 శనివారం
శే ఏ రా 8 52 ఉ రా 1-30 శే వర్జ్యం ఉ 8 40 కు
బ॥ ద్వాదశి నవంబరు 12 ఆదివారం
ఆ॥ ద్వా రా 11 2 మా స్త తె 4 8 వర్జ్యం ప 10.48 మొ 12-34.



ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక బ॥ ఏకాదశి
శనివారము

ఆహారవిధానము

భారత ప్రభుత్వ ఆహార విధానము ఎంత లోప భూయిష్టముగా పని చేయుచున్నదో కేంద్రశాసన సభయందు జరిగిన చర్చవల్ల వ్యక్తమగుచున్నది. ఆహార సభ్యుడు సర్ శ్రీ వత్సవాగారు ఈ సందర్భములో తాము సాధింపగలిగినదానినిగురించి అత్యుత్సాహముతో మాట్లాడినప్పటికీ, ఆహార సమస్య ఇకనూ క్లిష్టస్థితిలో నాటలేదని ఆయన కాదనలేకపోయెను. అధికాహారోత్పత్తి విధానము వల్ల బర్మానుండి యుద్ధమునకు పూర్వము దిగుమతి అయ్యే బియ్యము కన్న రెండింతలుగ లభించే పండినదని, వ్యవసాయ కార్యదర్శి జె డి. టైసన్‌గారు ప్రకటించిరి. ఇంత అధికముగా ఉత్పత్తి అయినప్పటికీ కూడ సర్ కౌసిజి జహాంగీరు రన్నట్లు వరి అన్నమునకు అలవాటుపడిన రాష్ట్రములకు ఆ సరకు నెందుకు ఇవ్వలేదు? ఆ ప్రాంతములో ప్రజలు ఎందుకు మాడిపోవలసి వస్తున్నది? అసలు విషయము ఈ అధికాహారోత్పత్తి విధానము తగినంతగా జయప్రదము కాకపోవుటయే గాక ఒక విధముగా విఫలము అయిన దనే చెప్పవలయును. యుద్ధమునకు పూర్వము మూడు ఏండ్ల లో సగటున సంవత్సరానికి పండిన పంటతో పోల్చిన ఈ అధిక ఆహార ఉత్పత్తి ఫలితము కొంత లక్షణీయముగా కనుపడినప్పటికీ కాంగ్రెసు సభ్యుడు అబ్దుల్ క్వాడిమ్‌గారు రుజువుచేసినట్లు 1930-31 సం॥ పంటతో పోల్చి చూసిన పంట సాక్షాత్తు తగ్గిపోయినది. 1939-40 నుండి 1942-43 వరకు వ్యవసాయక లెక్కలు పరిశీలించిన దేశము యొక్క సస్యము ఏమాత్రము అభివృద్ధి పొందినట్లు కనుపడదు. 1939-40 లో భారతదేశములో బియ్యముపంట 2 కోట్ల 58 లక్షల టన్నులు వచ్చినది 1941-42 లో 3 కోట్ల 43 లక్షల 33 వేల టన్నులు మాత్రమే పండినది. 1944-45 మార్చి 31 కి అంతమయ్యే రెండు సంవత్సరములకు పూర్వపు పంటకన్న 45 లక్షల టన్నులు ఎక్కువ ఆహారధాన్యములు పంట పండునని అంచనా వేసియుండిరని, కాని 10 లక్షల కన్న పెరుగుదలలేదనీ ఈ మధ్యనే మా ఢిల్లీ ఏలేఖరి వ్రాసియుండెను వారు అంచనా వేసిన 45 లక్షల టన్నుల ఆధికాహారధాన్యము, ప్రభుత్వ సస్యాభివృద్ధి కార్యక్రమమువల్లగాక, స్వభావసిద్ధంగా ఏర్పడిన పంటల సమృద్ధివలన అని ఎంచిరి. ఇదివరకల్లా ఆహారలోపము ప్రజాసహకార లోపము వల్లనూ, రాష్ట్రీయప్రభుత్వ కేంద్ర ప్రభుత్వము కు సమన్వయము కుదురనందువల్లనూ, దిగుమతులు తగ్గినందువల్లనూ ధరవాణా సౌకర్యముల లోపమువల్లనూ కలిగినదని చెప్పచూచినచ్చిరి. ఇపుడు జన సంఖ్య పెరిగినందువల్ల నని కూడ చెప్పుటకు సందేహించుట లేదు. ఈ కొత్తవాదన బహుశః చర్చిలు గారు క్రిందటి నెల యుద్ధసమీక్షయందు గావించిన సూచించిన తరువాత ప్రచారములోనికి వచ్చినట్లున్నది. కారణ మేమైనప్పటికీ కూడ ప్రభుత్వ ఆహారవిధానము, సహజ లోపమువల్ల గాని, కార్యక్రమములో గాని దోషవల్ల నైతేనేమి, సంపూర్ణముగా అపజయమందినది. యుద్ధమువచ్చి అయిదు సంవత్సరములు అయినప్పటికీ కూడ ఇంతవరకు ప్రభుత్వము అవలంబించిన పద్ధతి ఆహారలోపమును సర్దలేకపోయినది. సహజముగా ఆహార పంట లోపమున్న ప్రాంతములలోటు మాట ఎట్లున్నను, మిగులు ప్రాంతములని ప్రకటించిన జిల్లాలలో కూడ లోటు పరిస్థితి ఏర్పడినది. దీనికి కారణము మొత్తము మీద నేకరణ పంపకవిధానములో లోపముండి అయి యుండవలయును. కోస్తాఆంధ్రజిల్లాలనేకము మిగులు జిల్లాలని ఎంచినపుడు, విశాఖ జిల్లాలో కాటకము ఏర్పడి ప్రజలు ఆకు అలము తినవలసివచ్చినదన్న అంతకన్న విపరీత ముండదు. తాత్కాలికముగా అక్కడక్కడ ఉపద్రవములను ఉపశమింప చేయుటకు చివరిఘడియలో ప్రక్రియలకు ప్రయత్నించుచున్నారే గాని ముందుగా, దూరదృష్టితో కార్యకలాపము జరుపుచున్నట్లు లేదు. యుద్ధానంతర పునర్నిర్మాణమునుగురించి చేయుచున్న ఆర్భాటములో ఒకవంతైనా ప్రస్తుతస్థితి నివారణకు వినియోగించిన మంచిది. ప్రభుత్వము ఇంత ఆర్భాటము చేసినప్పటికీ కూడ ఇన్ని కోట్ల జనాభాలోను 4 కోట్ల 20 లక్షల ప్రజలుమాత్రమే రేషను కార్డుల పద్ధతిమీద ఆహార పదార్థములు సప్లయి చేయబడుచున్నారు. వారందరూ ఎక్కువగా పట్టణవాసులే. మిగిలిన ప్రజలందరూ, దాదాపు తమ స్వంత నేకరణ ప్రయత్నము మీద నే ఆధారపడవలసియున్నది. ఈమధ్య సర్ శ్రీవస్తవాగారు మద్రాసుకు వచ్చినపుడు బియ్యము తక్కువగా యున్నందువల్ల కొంతవరకు ఇతర అహార ధాన్యములు ప్రత్యామ్నాయముగా వినియోగించ వలసిన దనిరి. మద్రాసులో అదే విధముగా 8 వ వంతు గోధుమ లిస్తున్నారు. నిజముగా వెనుక బర్మానుండి ఎగుమతి అయ్యే బియ్యము కన్న రెండింతలు అధికముగా పంట పండిన పూర్తిగా బియ్యము తినే ఈ రాష్ట్రవాసులను కొంత గోధుమలు తినుమనడ మెందుకు!

కాబట్టి ప్రభుత్వ విధానము దూరదృష్టితో సమగ్రముగా నిర్ణయింపబడినట్లు లేదు. పట్టిక్విజిషను ధరల నిర్ణయమువల్ల సమాన్య పరిష్కారము కాదు. ఉత్పత్తి దగ్గరనుంచి, పంపిణీవరకు సంపూర్ణ బాధ్యతను ప్రభుత్వము వహించవలసి యున్నది. అహార విషయమున భారతదేశమును ఏకఖండముగా చూడవలసి యున్నదని సర్ శ్రీవస్తవాగారే ఒప్పుకొనియున్నపుడు, ఆ సూత్రమును సంపూర్ణముగా ఆచరణలో పెట్టవలసి యున్నది. లా-ఆర్డరును కాపాడుటకు కేంద్ర ప్రభుత్వము వందలకొలది ఆర్డినెన్సులను దేశ మంతటా అమలు జరుపగలిగినపుడు ఆహార విషయమున రాష్ట్ర ప్రభుత్వములు సహకారమును పొందలేదనుట హాస్యాస్పదము. ఇదివరకు వచ్చిన తప్పులు పునరావృత్తి కాకుండా ఆ విధముగా ఆలోచించి, ప్రజాసహకారమున కర్థించుటవల్ల ప్రయోజనముండదు. శ్రీ బుల్లాభాయిదేశాయి గారు కేంద్రశాసనసభ చర్చలో ప్రభుత్వమును హెచ్చరించుచూ చెప్పినట్లు "ప్రజాభీష్టమును గౌరవించి ప్రజలచేత గౌరవింపబడే పరిపాలనా విధానము ఏర్పడే వరకూ ఈ సమస్యను పీనమెత్తుకూడా పరిష్కరింపజాలరు."

అమెరికాలో ఎన్నికల ఫలితాలు

ఉభయపార్టీలబలాబలాలు

న్యూయార్కు, నవంబరు 9: అమెరికాలో కొత్తగా జరిగిన ఎన్నికలకు ఎనభయభిదైన సెనెటు కాంగ్రెసభ్యులు డిమోక్రటిక్ పార్టీసభ్యులు అరొత్తగా 19 మంది ఎన్నుకోబడిరి. పాతవాళ్ల పోటీలేకుండా తమస్థానమునకు తామే తిరిగివచ్చినవారు 36 మంది మొత్తము డెమోక్రటిక్కు పార్టీ సభ్యులు 55 మంది.

రిపబ్లికను పార్టీవారు: కొత్తగా ఎన్నుకోబడినవారు 13 మంది. పాతవాళ్లే తిరిగి వచ్చిన పునరావృత్తి సభ్యులు 24 మంది. రిపబ్లికను పార్టీసభ్యులు మొత్తం 32 మంది.

దిగువ సభయైన ప్రతినిధులసభలో ఈ డెమోక్రటిక్కు పార్టీవారు 241 మంది రిపబ్లికను పార్టీవారు 175 మంది.

ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిన యాజు నెట్టుగారికి నియోజకవర్గాల తాలూకు మొత్తం 531 వోట్లలో 432 వరకు యాజు నెట్టుకు లభించవచ్చునని కొందరు అంచనా వేస్తున్నారు.

పసిఫికులో బ్రిటిష్‌నావలు

లండన్, నవంబరు 8: ఫిలిప్పీన్సు ప్రాంతంలో యిటీవల జరిగిన నౌకాయుద్ధంలో దెబ్బతిన్న కొన్ని జపాను నావలు దూర ప్రాచ్యంలో తిరిగి పెద్ద నౌకాయుద్ధం జరిగేలోగా యుద్ధానికి బహుశా మళ్లీ సిద్ధంగా నుండవచ్చునని డెయిలీ టెలిగ్రాఫ్ నౌకా వలేఖరి కెల్మెల్ ఎడ్వర్డ్సుగారు యీవాళ వ్రాశారు. అయితే పెసిఫికు నౌకాబలంలో యిక మీద ఒక ముఖ్యమైన మార్పు రావచ్చు. ఇపుడు ఒంటరిగా ఏకహస్తంతో జపాను నౌకాబలాన్ని డీకొనుచున్న అమెరికా నౌకాబలమునకు బ్రిటిషు దూరప్రాచ్య నౌకాబలం తోడ్పడును.

ఈ ఉభయదేశాల నావలు రెండు వైపులనుండి జపాను నావలపై యికమీదట దెబ్బ తీయగలవు. నాటి ఇరువైపులా ఎదుర్కొటానికి జపాను నౌకాబలం రెండుగా విడిపోవలసివచ్చును. ప్రతిపక్షకాపాడుకోటానికి ఏవిధమైన వ్యూహం జపాను నిర్ణయించుకొనునో చూడవలసియున్నది.

రాయిటరు.

కలకత్తా విశ్వవిద్యాలయంలో అగ్రస్థానం ఆడవాళ్లకు

కలకత్తా, నవంబరు 8: కలకత్తా విశ్వవిద్యాలయంలో యీ సంవత్సరం యం. ఏ. పరీక్షలో మనస్తత్వశాస్త్రంలోను, సంస్కృతంలోను, [illegible] శ్రేష్ఠస్థానాలలో అగ్రగణ్యులుగా ప్రకాశయినారు.

650500 టన్నుల ఆహారధాన్యము కాక, ఇంకనూ కొంత దిగుమతి కానున్న దని సర్ జె పి. శ్రీవాస్తవాగారు చేసిన ప్రకటన ప్రజలకు సంతృప్తి నివ్వవచ్చును. కాని దేశమును ఆహార ధాన్య విషయమున స్వయం సమృద్ధిగా చేయవలెనను సంకల్పముతో భారతప్రభుత్వము తన కార్యవిధానమును నిర్మించవలసి యున్నది. భారత ఆహార సమస్యను పరిశీలింపవచ్చిన బ్రిటిషు ఆహారమంత్రి వర్గ కార్యదర్శి హెన్రీఫ్రెంచిగారు సెప్టెంబరు మాసమున లాహోరులో పత్రికా ప్రతినిధుల సమావేశములో మాట్లాడుచూ బియ్యము విషయములో భారతదేశము తన ఉత్పత్తిమీదనే ఆధారపడవలసి యున్నదనిరి. ప్రభుత్వ సభ్యుడు ఈ సంగతి గమనించుట అవసరము. ఈ విధమైన కార్యక్రమ భారమును వహించి అమలు జరుపుట తమకు అసాధ్యమని తోచిన, సాధ్యమని ఎంచి అమలు జరుపు సిద్ధముగా నున్న ప్రజానాయకులకు ప్రభుత్వాధికారమును నప్పగించుట ధర్మము. అలాగ ప్రస్తుత నిష్పక్షిణోజన పద్ధతి నవలంబించి, ఇరుకునడచి, ప్రజాసహకారమున కర్థించుటవల్ల ప్రయోజనముండదు. శ్రీ బుల్లాభాయిదేశాయి గారు కేంద్రశాసనసభ చర్చలో ప్రభుత్వమును హెచ్చరించుచూ చెప్పినట్లు "ప్రజాభీష్టమును గౌరవించి ప్రజలచేత గౌరవింపబడే పరిపాలనా విధానము ఏర్పడే వరకూ ఈ సమస్యను పీనమెత్తుకూడా పరిష్కరింపజాలరు."

భారత అసెంబ్లీ

(1-వ పేజీ తరువాయి)

పరిస్థితులలో గ్రామీణ ప్రజలకు బాగా తెలుసునని, ప్రభుత్వం ఈ విషయంలో పల్లెటూరుల తెలివితేటలను సద్వినియోగం ఉపయోగించుకోవాలనీ కూడా సూచించారు.

నేపాలునుండి లక్షటన్నుల బియ్యం దిగుమతి చేసుకోడానికి బెంగాలుప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే, కేంద్రప్రభుత్వం అడ్డుపడి ఆ బియ్యాన్ని తన ఏజెంటు ద్వారా ఎక్కువ ధరకుతాను, తద్వారా 40 లక్షల రూపాయలు సమకూర్చదనీ, ఆ బియ్యాన్ని ఎలా బెంగాలుకు చెప్పాలో ఏజెంటుకు తెలియని కారణంచేత, సదరు 50 లక్షల రూపాయలవరకు వృథా అయిపోయిందనీ నవాబ్జాదా గారు బయటపెట్టారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలపై వేయబోతున్నదనీ, తిండిలేని ఈ రోజులలో ఇంత బియ్యాన్ని ధరవాన్ని ఇలా నష్టపరచడం ఘోరమనీ కూడా అన్నారు.

'నిరుపయోగ ప్రతిపాదన' భూలాభాయి విమర్శ

కాంగ్రెస్ పక్ష నాయకుడు భూలాభాయి దేశాయిగారు ప్రభుత్వ ప్రతిపాదనను ఖండిస్తూ ఇలా ప్రసంగించారు: "ప్రభుత్వం ఆకరు అందని పోకరు పొందని నిరుపయోగ ప్రతిపాదనను చేసి చర్చ సాగించింది. ఆహార సమస్య అతి ప్రధానమైన విషయం. తాము అనుసరించవలసిన విధానాన్ని ప్రకటించవలసిన బాధ్యత తనపై ఏ మీ లేనట్లుగా, ఆహారశాఖా సభ్యుడు ఈ సమస్యను గురించి ఆలోచిస్తానని మాత్రమే ప్రతిపాదించాడు. ప్రభుత్వం ఏదైనా ప్రతిపాదనను చేయదలచుకుంటే, ఇకమీదటనైనా ఆ ప్రతిపాదన స్పష్టంగా, అసందిగ్ధంగా వుండడం అవసరమని కోరుతున్నాను. ఆ ప్రతిపాదనను విన్నవారు అంతకంటే శ్రేష్ఠతరమైన విధానం ఏదైనా వుంటే చెప్పడానికి సహాయపడేటట్లుగా వుండాలి. గత సంవత్సరం దేశ లో ఇంతకన్న కష్టమనేది విని యెరుగనంతటి ఘోరమైన క్షామం వచ్చింది. గత క్షామపరిస్థితివల్లా, పుష్టికరమైన ఆహారం లేనందువల్లా యీ స్వల్పం అంటువ్యాధులు ప్రబలినవి. భారత ప్రజలు ఇంత బలిదానం ఇవ్వకగిన కారణమేమిటో జెప్పవలసిన బాధ్యత యీ ప్రభుత్వంపై వున్నది. 20 లక్షలకు పైగా సైనికులను భారతదేశం వివిధ యుద్ధరంగాలకు అప్పించడమేగాక ఇదాపు 20 లక్షల మంది ప్రజలను క్షామదేవతకు బలిగా కూడా యిచ్చింది. 30 లక్షలకు పైగా ప్రజలు కలరా మొదలైన అంటువ్యాధులవల్ల ఆహుతి అయినారు?

సమస్యలున్నదనే చెబుతున్నాను. ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రస్తుతం సాగుగాకుండా వున్న భూమినంతనీ సాగుబడికింద తీసుకురావాలి ప్రతివారం మేరలో ఎక్కువ పంటపండేటట్లు కూడా చూడాలి. ఆహారధాన్యాల పంపిణీ విషయంలో ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపడంలేదు. కొన్ని ప్రాంతాలలో పంపిణీ అసమానంగా వున్నది ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ నిర్వహణలో భాగం లభించినట్లయితే, నేటి ఘోరపరిస్థితి ఏర్పడేదేలేదు. ప్రభుత్వం తప్పకుండా పడుతున్నదంటే, అందుకు మందు ప్రభుత్వాన్ని పూర్తిగా మార్పువేయడమే ఈ విషయాన్ని ఇదివరకు ఎన్నోసార్లు బాహాటంగా చెప్పాను. నేను ఇలా చెబుతున్నానంటే ఇదంతా రాజకీయ సంబంధమైన కారణంగాని, జాతీయమైన కారణంగాని ఏదీ లేదు. ఇందుకు ఒకే ఒక కారణం వున్నది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పరస్పర సహకారంగాని, పరస్పర విశ్వాసంగాని లేనంత కాలం ఏ ప్రభుత్వం ప్రస్తుత సమస్యను ఎన్నటికీ తీసుకోజాలదు. దేశభాషలలోను ఆంగ్లభాషలోను ఆంధ్రపత్రికలలోను అగ్రగణ్యులుగా ప్రకాశయినారు.

సమస్యలన్నింటికీ కేంద్రప్రభుత్వమే బాధ్యతవహిస్తుంది. దక్షిణ భారతదేశ అవసరాలు ప్రమాదకరంగా పరిణమించిన వని నా అభిప్రాయం. ఆ ప్రాంతాల సహాయం కోసం కొంత పనిజరిగి తీరాలి.

గ్రామసీమలలో రేషనింగ్ ఎలా పని చేస్తుందో మలబారులో మున్ముందుగా పరిశీలించి చూస్తాను. తర్వాత మిగతా ప్రాంతాలకు కూడా వర్తింప చేస్తాను. ముందు మలబారులో ప్రయత్నించి తర్వాత విశాఖపట్టణం చూస్తాను. నేపాల్ బియ్యం గోదావరి జిల్లాలో సరాసరి డాడా విదరాలన్నిటినీ తలకిందులుగా ప్రకటించాను. కెనడానుంచి కస్టమ్సు గోధుమలు ఆక్షేపణీయంగా లేవని స్వయంగా భోంచేసి తెలుసుకున్నాను. మన పరమ లక్ష్యం ఒకటే అందరికీ ఆహారం లభ్యమయ్యేటట్లు చేయడమే. ఆహార విషయానికి చెందిన పవిత్రసమస్యకూ, రాజకీయాలకూ యెక్కడా సంబంధం లేదు. అంచేత అందరం శక్తివంచనలేకుండా కృషిచేసి సమస్యను పరిష్కరిద్దాము. ప్రజాప్రతినిధుల సహాయంలేకపోతే, నాశాఖ చేస్తున్నా సాధించలేదు."

గాంధీ-సప్రూ సంభాషణ

పూణా, నవంబరు 10: మహాత్మా గాంధీ సప్రూ గారితో మాట్లాడారు. అర్థరాత్రి సమావేశాన్నిగూర్చి, భారత జాతీయ ఒక రాజ్యాంగం తయారు చెయ్యటాన్నిగూర్చి అడిగారా "జీవన్ మరణ్ కాని, కాదనిగాని ఏమీ చెప్పను. ఈ విషయాలను గూర్చి చెప్పడాన సమర్థుడు మహాత్ము డొక్కడే అయితే అడిగండి" అని సప్రూగారు చెప్పారు. సప్రూగారు ఇవాళ పుణకు అటాబాక్ వెళ్లిపోయారు.

సర్దారు పటేలు

వార్ధాగంజ్, నవంబరు 9: సర్దార్ వల్లభభాయిపటేలు బంధువులతో మాటలాడడానికి సర్కారుగారు యిచ్చిన అవకాశాన్ని వదులుకొన్నారు. అని సేవాగ్రామములో తెలియవస్తూవుంది.

శ్రీ కొవ్వలి గోపాలరావుగారి విడుదల

చెన్నపురి, నవంబరు 9: పి॥గో॥ జిల్లా కాంగ్రెసునాయకులు కొవ్వలి గోపాలరావుగారు తంజావూరు జైలునుండి విడుదల అయినారు.

ఈ సమాధానం చెబుతాను. 1939 లో యుద్ధం ప్రారంభమైనప్పుడే అవసర సామగ్రి ధరలను కంట్రోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నది. రాష్ట్రీయ ప్రభుత్వాలకు అవసరాధికారాలు సైతం ఇచ్చాము. ఆహార ధాన్యాలధరలను గురించి ఆలోచించడానికి 1939 అక్టోబరులో ఇండియా ప్రభుత్వం ఒక సమావేశాన్ని సైతం జరిపింది. రాష్ట్రీయ ప్రభుత్వాల ప్రతినిధులు, సంస్థానాల ప్రతినిధులు ఆ సమావేశానికి హాజరైనారు. వ్యవసాయ ఫలసాయాల ధరలను కంట్రోలు చేయకూడదని కాంగ్రెస్ పట్టుపడుతున్న రోజులవి (కాదుకూడదు కేసులు) సంయుక్త రాష్ట్రాల కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఆహారధాన్యాల ధరలు కంట్రోలు చేయవలసిందని నేను స్వయంగా కోరితే నేనేదో స్వార్థ ప్రయోజనాన్ని కోరుతున్నానని కితకితలు పెట్టి వుత్తచెయి చూపారు. ఉత్తరుత్తరా ఏర్పడిన పరిస్థితివల్ల కాంగ్రెస్ వారు కూడా ధరల కంట్రోలు కావాలన్నారు. తర్వాత వార్షిక సంవత్సరం పాటు కాంగ్రెస్ వారు అధికారంలో వున్నప్పటికీ వారు నిద్రపోతూ ఇదే ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. (అపహాస్యం అని కేక)

(మీరూ, కాంగ్రెస్ అధికారంలోవుంటే ఆలా జరిగేదేమో గాని, మీరు కాస్తలు వుంటేకదా జోస్యం చెప్పగలం.)

1940 లో మరొక సమావేశం జరిగింది అప్పుడూ ధరల కంట్రోలు పనికిరాదనే తీర్మానించాము.

1941 లో జపాను యుద్ధంలోకి దిగడంతో వాస్తవమైన చిక్కు ఏర్పడింది. జపాన్ యుద్ధంలో దిగుతుందని ఎవరూ కాంగ్రెస్ వారు, ముస్లిం లీగువారు కలలోకూడా అనుకోలేదు. ఆఫీసులలో మరొక సమావేశాన్నికూడా ప్రభుత్వం జరిపింది. ధరల కంట్రోలుకు అది ప్రతికూలంగానే నిలచింది. అప్పటినుంచీ ప్రభుత్వమే చెయ్యబోయేదని చర్యకు దిగడం మొదలుపెట్టింది. మేము తప్పులుచేసినమాట నిజమే. అది నేను ఒప్పుకుంటున్నాను. కాని, మీరు అన్నా, ఆవేశపులు జరిగేవని నా వాదన- ఇతరంగా అంటే ఘోరమైన తప్పిదాలు జరగకూడదు అనుదాని పేస్తున్నాను. మొత్తానికి మేము పరిస్థితిని జయప్రదంగా పరిష్కరించామనే నా ఉద్దేశం. గత సారి శాసనసభ సమావేశంలో మీలో ఒకరూ కోళ్లను గురించీ, గుడ్లను గురించీ ప్రస్తావించలేదు. ఇప్పుడు బియ్యం లేవనీ గోధుమలు లేవనీ అనడంలేదు అంటే అది ప్రతిచోటా దొరుకుతున్నదన్నమాట. సర్వత్రా ధరలు తగ్గడమే ప్రభుత్వ విధానం సఫలమవుతున్నదనడానికి నిదర్శనం. కలకత్తా నగరంలో కేంద్రప్రభుత్వమే బాధ్యతవహిస్తుంది. దక్షిణ భారతదేశ అవసరాలు ప్రమాదకరంగా పరిణమించిన వని నా అభిప్రాయం. ఆ ప్రాంతాల సహాయం కోసం కొంత పనిజరిగి తీరాలి.

గ్రామసీమలలో రేషనింగ్ ఎలా పని చేస్తుందో మలబారులో మున్ముందుగా పరిశీలించి చూస్తాము. తర్వాత మిగతా ప్రాంతాలకు కూడా వర్తింప చేస్తాము. ముందు మలబారులో ప్రయత్నించి తర్వాత విశాఖపట్టణం చూస్తాము. నేపాల్ బియ్యం గోదావరి జిల్లాలో సరాసరి డాడా విదరాలన్నిటినీ తలకిందులుగా ప్రకటించాను. కెనడానుంచి కస్టమ్సు గోధుమలు ఆక్షేపణీయంగా లేవని స్వయంగా భోంచేసి తెలుసుకున్నాను. మన పరమ లక్ష్యం ఒకటే అందరికీ ఆహారం లభ్యమయ్యేటట్లు చేయడమే. ఆహార విషయానికి చెందిన పవిత్రసమస్యకూ, రాజకీయాలకూ యెక్కడా సంబంధం లేదు. అంచేత అందరం శక్తివంచనలేకుండా కృషిచేసి సమస్యను పరిష్కరిద్దాము. ప్రజాప్రతినిధుల సహాయంలేకపోతే, నాశాఖ చేస్తున్నా సాధించలేదు."

భీమవరంలో కాలేజీ

పంచాయితీబోర్డు తీర్మానం

శాశ్వత విశాఖపట్టణము

నవంబరు 8: నిన్న సాయంత్రం 4 గంటలకు భీమవరం పంచాయతీబోర్డు ఆఫీసున జరిగిన మీటింగులో 1945 వ॥ జూలై నెలలో భీమవరంలో స్థానికబడ్జెటుతో ఏర్పడబోయే పశ్చిమ గోదావరిజిల్లా శాసనసభకు ప్రతి సభ్యునికు 5000 వరాకు మిచ్చుటకు భీమవరం పంచాయతీబోర్డువారు ఏకగ్రీవముగా తీర్మానించారు.

భీమవరం పట్టణములోనే సేకరించకు ఏబదివేల రూపాయిలు వసూలు అయినవి. భీమవరం పట్టణములోనే ఒక లక్ష రూపాయిలు వసూలుచేయ నిశ్చయించుకున్నారు. భవన నిర్మాణములకై తోటస్థలములు కూడ దానము చేయబడుచున్నవి.

ఋణనివారణచట్టం ఎల్లా పనిచేస్తోంది?

మద్రాసు వ్యవసాయ దారిద్ర్య ఋణనివారణ చట్టం ఇంతవరకూ ఎల్లా పనిచేసింది? తెలుపుతూ మద్రాసు ప్రభుత్వం వారి క్రింది లెక్కలు వెల్లడిచేస్తున్నారు. 1944 సెప్టెంబరు ఆఖరుకు 1,635 కేసులు పరిష్కారమైనవి 1,198 పెండింగులో వున్నవి. 8, 9, 13, 18 (1) 19 సెక్షన్ల క్రింద పరిష్కారమైన దరఖాస్తులు నిలవరూ 8,94,940, రు॥ 79 మాసాల్లోనూ పరిష్కారమైన మొత్తం 9,31 20,815. మూడు నెలల్లో తగ్గించిన ఋణం రు 4,97,332 రు॥ 79 మాసాల్లో 4,44,00,844.

మైదాపిండి ధర

వస్తువుల ధరలు పెరగటంవల్ల 150 పౌండ్లబస్తా ఆస్ట్రేలియా గోధుమల మైదాపిండి అమ్మకంపన్ను మీ హాగా బోర్డు ధర రు 18-6-9 కరూ, చిల్లర ధర పౌండు 0-6.8 చొప్పున మద్రాస్ కలెక్టరు నిర్ణయించారు.

చర్చిలు ప్రసంగం

(1-వ పేజీ తరువాయి)

ము కోసము కన్సర్వేటివ్ అంతా త్రికరణ శుద్ధిగా సహాయము చేయడానికి సమర్పించాడు ఈ పద్ధతికి అందరూ చకితులయిపోవలసి దే రాజకీయ థేవాజోటుతో శాంతి వాక్యముతో కానీ పరిష్కారము కాని దేశాలవారికి జీవితాంతమువరకూ తామే అధినేతలుగా ఉండడమో మో లక్ష్యముగా పెట్టుకొన్న దేశాల వారికి తాము అనుకొన్నదానికి విరుద్ధము అయినప్పుడు దౌర్జన్యము చేసికానీ పట్టు చేసికానీ రాజోవాజో అయ్యే దేశాలవారికి ఈ అమెరికావారి అవసరము ఎట్లా ఉంటుంది!

బ్రిటనులో ఎన్నికలు

యెయ్యిన్నీతొమ్మిదన్నూటనలభై అయిదు సంవత్సరములో ఈ ప్రాచీ ద్వీపములో (ఇంగ్లాండులో) ఎన్నికలు జరగవలెను. జరుగుతవనే అనుకోవలెను. మనదేశములో అంతరమంటు అమోఘమయిన ఐక్యభావము ఉంది. చిరకాలమునుంచీ ఈ దేశములో ఈ న్నవారందరు న్నూ, అన్నదమ్ములుగా ఉంటూ ఉన్నారు అందువల్లనే మహా కష్టకాలములోకూడా మనము తట్టుకొని గలిగినాము. ఈ పద్ధతి చెడకుండా మనరాజకీయులయ్యలకు ఏ నిగమయిన భంగపాటున్నూ రాకుండా ఉండేట్లుగా సరసముగా సంతోషముగా ఎన్నికలు సాగవలెను. ఈ యుద్ధకాలములో రూజ్‌వెల్

పిల్లల కోమల దేహానికి, దుంపనూనెతో చేసిన కాంతి సబ్బును మించినది లేదు. పరిశుభ్రత, సౌకుమార్యం చేకూర్చడానికి ఇది అనేక శతాబ్దాలుగా పేరుగాంచినది.
కాంతిసబ్బు మీకుకూడా అనువైనదే. దీని నురుగు, శరీరంలోని సూక్ష్మరంధ్రాలను అణిచివేసే చురుకుదనాన్ని తొలగిస్తుంది.
కాంతిసబ్బు వాడితే కలిగే గుణం మీకళ్ల ఎదుటే కనిపిస్తుంది.

కాంతి సబ్బు దీనిలో జంతువసంబంధమైన కొవ్వు చేరలేదని గుర్తింపండి.

Manufactured by SWASTIK OIL MILLS LTD., BOMBAY. 15

సేల్సుడిపో : 158 బి. బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

11-11-44 ఫ్యాక్టరీ : తిరుచినాపల్లి. Tel : "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లుచేసినవగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు : పి. నంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపలి.

ఒ బరు 22 విడుదల

ప్రతిభావారి
మహత్తర పౌరాణిక చిత్రరాజము
శ్రీ సీతారామ జననం

విడుదల కేంద్రములు
బెజవాడ
గుంటూరు
రాజమండ్రి
విశాఖపట్టణం
మచిలీపట్టణం.

ప్రొడ్యూసర్, డైరెక్టరు : జి. బలరామయ్య.
స్టుడియో : శోభనాచల.

తారాగణం

* కమలాకోట్నీస్ * గద్దయ్య * బలిజేపల్లి
* ఋష్యేంద్రమణి * లంకాసత్యం * పారుపల్లి
* త్రిగల * నాగేశ్వరరావు * బి. యస్. రాజు * రామాక్షి.

For Andhra : Poorna Pictures, Gandhinagar, Bezwada.
For Mysore & Ceded Dist. : Shanta Pictures, 515, Avenue Road, Bangalore City.
For Nizams & Bombay Presy. : Deccan Film Distributors, Sultan Bazar, Hyderabad (Deccan).

నాపడా ఉప్పు ఎగుమతులు

పర్మిటుల విషయమై అన్యాయం

నాపడా, నవంబరు 8: నాపడా వర్తక సంఘము వారు ఈ క్రింది ప్రకటన గావిస్తున్నారు :

విశాఖపట్టణం జిల్లా నాపడా గ్రామంలో ప్రతి యేటా 16 లక్షల మణుగుల ఉప్పు తయారవుచున్నది. అందులో నూటికి తొంబదిపాళ్లు ఇతర రాష్ట్రాలకు అనగా బెంగాలు సెంట్రలు ప్రావిన్సు వరిస్సాలకు ఎగుమతి అవుతూ యుండి. ఎగుమతి పెర్మిట్లు నాపడాలో యున్న ఉప్పు రిగుమతిదార్లకు మదరాసు ప్రభుత్వమువారు యిస్తూ యుండేవారు. యీ సంవత్సరము జూలైనెలనుండి యీ ఉప్పు ఎగుమతి పెర్మిట్లు ఏ కారణముచేతనో నాపడా ఉప్పు ఎగుమతి దార్లకు యివ్వకుండా వరిస్సాలోయున్న ఉప్పు దిగుమతి చేసుకొనుచుండెవారికే యీ పెర్మిట్లు మన మదరాసు ప్రభుత్వమువారు యిస్తూ యున్నారంటే ఎంత విచారకరమైన విషయమో ఆలోచించ కోరెదము.

ఎగుమతిదార్ల ఎగుమతి హక్కు అనుభవములు అకారణముగా తొలగించి మన ప్రభుత్వము మనల నిరాకరించి పైరాష్ట్రములవారికి అదనపు సదుపాయములు కల్పించుట అన్యాయం. ఇట్టి ఏర్పాటు ప్రస్తుతము వరిస్సా రాష్ట్రనివర్తకులతో ఏర్పడియున్నది. యిదిగాక యింకను బెంగాలు రాష్ట్రనివర్తకులతో కూడా యిట్టి యేర్పాటు జరుగునన్నిరూఢిగా తెలియుచున్నది. ఇది చాలా శోచనీయమైన విషయము.

కాబట్టి మన ప్రభుత్వము తక్షణము తన్నిశ్చయ తీసుకొని నాపడా ఉప్పు ఎగుమతి పెర్మిట్లు పూర్వవలె యిప్పించి న్యాయముగా ప్రవర్తించుమని విన్నయపూర్వకముగా వేడుకొనుచున్నాము.

కంభంతాలూకా ఈనాందారి రైతుసభ

కర్నూలు, నవంబరు 8: కంభంతాలూకా యీనాందారి రైతుల మహాసభ శనివారం మోకుకుండ్రగ్రామములో కర్నూలుజిల్లా కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ యాలూరు స్వామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను.

సమావేశమును ప్రారంభించిన కోనేరు రాజగోపాలరావుగారు మాట్లాడుచు 1936 సం॥ మద్రాసు యెస్టేటులాండుఆక్టు సవరించి అంతకుపూర్వం మేజరు యీనాములగాని భూములను రైతులే సేద్యాచేస్తూవుండే కుడివరం హక్కు రైతులకు లభించిందా యా, అట్టి యీనాములలో శిస్తులనుగూర్చి యీనాందార్లకు, రైతులకు భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు సదరు ఆక్టు ప్రకారము జిల్లాకలెక్టరు తగ్గించుకొనితీర్పవలెననిరి.

అధ్యక్షుడు ముఖ్యముగా మోకుకుండలో రైతులుపడుచున్న బాధలను విచారాన్ని తెలియజేస్తూ యీనాం రైతుల హక్కుల రక్షణకు జిల్లా అంతటా ఆందోళనగావించాల్సి వుందనియు, సాధ్యమైనంతవరకు యీనాందార్లు రాజీకొరకు పూనుకునేటట్లు రైతుల సంఘీభావం పెంపొందింప చేయాలనియూ చెప్పారు.

జాతీయనాయకులను విడుదలచేయాలనియు, జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనియు, యీనాం రైతుల రక్షణకు యిటీవల మదరాసు ప్రభుత్వం తీసికొని రాదలచిన సవరణలకు ఆంధ్రరాష్ట్ర యీనాం రైతుల రాయబారవర్గం వారు యిచ్చిన సూచనలను బట్టరుస్తూ తీర్మానించిరి.

విశాఖజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం

నవం 4: శ్రీకాకుళం శ్రీ బి. రామలింగంగారి యధ్యక్షతను శ్రీకాకుళం ఎయిడెడ్, మిషన్ బోర్డు మ్యునిసిపల్ ఎలిమెంటరీ యుపాధ్యాయులు సుమారు 170 వుంది పదూ పేకమై ఆంధ్ర ప్రైమరీ టీచర్స్, మేనేజ్మెంటు ఫెడరేషనుకు ఉపసంఘముగా ఉత్తరవిశాఖజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘమును స్థాపించిరి.

హయర్ గ్రేడు వుపాధ్యాయులు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకట్టి పాసైనవెంటనే పూర్వవలె సెకండ్‌గ్రేడ్ టీచింగు సర్టిఫికేటుగా, కన్ఫర్టు చేయవలెననియు, 3 మాసములకు యిచ్చుచున్న గ్రాంటులకు యేనెలకానెల యివ్వవలెనని తీర్మానించిరి. ఆంధ్రరాష్ట్రటీచర్లు, మేనేజర్లు, ఫెడరేషనుకు శ్రీ కె. యస్. సిద్ధాంతి జి, సుబ్బారావు, యస్. ఈశ్వరప్పారావు డి. భగన్నాథరావు, బి. రామమూర్తిగార్లను ప్రతినిధులుగా యెన్నుకొనిరి.

శ్రీకాకుళం వైస్ చైర్మెన్ ఎన్నిక

నవంబరు 4: శ్రీకాకుళం మున్సిపల్ కౌన్సిలువారు కౌన్సిలు భవనమున వైస్ చైర్మన్ బరాటం శంకరనారాయణ శెట్టిగారి యధ్యక్షతను సమావేశమైరి. శ్రీ బరాటం వెంకటరమణయ్యశెట్టిగారిని వైస్ చైర్మన్‌గా యేకగ్రీవంగా ఎన్నుకొనిరి.

స్టేటు కౌన్సిలు

1 వ పేజీ తరువాయి

అనకూలంగా 7 వోట్లూ, ప్రతికూలంగా 23 వోట్లూ రావడంతో అది వీగిపోయింది.

స్పెషలు ట్రిబ్యూనలు

నేర విచారణ విషయంలో స్పెషల్ ట్రిబ్యూనలు సంఘాన్నీ, భారతప్రభుత్వ శాఖల పరిపాలనాజమాయిషీనుంచి వెంటనే తప్పించి హైకోర్టుల పరిపాలనాజమాయిషీకిగాని, లేదా శాసన నిర్మాణ శాఖకంటే ఏర్పడ్డ తటస్థశాఖ పరిపాలనాజమాయిషీకి గాని వెంటనే మార్చివేయవలెనని గవర్నరు జనరలకు సిఫారసు చేస్తూ తాను ప్రతిపాదించిన తీర్మానాన్ని, చక్రపాణి నంతరం, యు. యస్. దలాలుగారు ఉపసంహరించుకొన్నారు.

ఇంగ్లీషు ధర్మశాస్త్ర సిద్ధాంత ప్రకారం విచారణ జరపడం వ్యయంగా, సబబుగా జరపడం మాత్రమే కాక నిందితులకు తమకు సరియైన న్యాయం జరుగుతున్నదని భావించేటట్లు చేయడం కూడా చాలా అవసరమని దలాలుగారు చెప్పారు. "మామూలు కోర్టులు ప్రస్తుతం తమపైకోర్టువారి ఆజమాయిషీకి ఎంతోకొంత లోబడేవుటున్నాయి కాని, స్పెషల్ ట్రిబ్యూనలుకుమాత్రం అలాంటి ఆజమాయిషీగాని, ఇతర కోర్టులకు లొంగివుండడంగాని జోత్తిగాలేదు. ప్రాసిక్యూషన్లను స్వతంత్రంగా బాధ్యతవహించునట్టి శాఖల ఆజమాయిషీలో ఈ స్పెషల్ ట్రిబ్యూనలులు ఎలా వుండగలుగుతా"యని ఆయన అడిగారు. ఆర్థికశాఖవారికి ఇన్‌కంటాక్సు అపెలేటు ట్రిబ్యూనలులపైన అధికారం వుండరాదు. అలాగే యుద్ధశాఖవారికి వారు అదరాసక్తులు చూపే ప్రాసిక్యూషను కేసులు విచారించే ట్రిబ్యూనలులపై అధికారం వుండరాదు" అని కూడా వివరించారు.

ప్రాసిక్యూటరే జడ్జిని నియామకం చేసే టట్టయితే సదరు జడ్జిని నిందితుడు న్యాయతః పరిగణింప వలసినంత నిష్పాక్షిక వ్యక్తిగా పరిగణింపడు కాబట్టే మేమీ మార్పును సూచింపవలసి వచ్చిందని పి. యన్. సప్రూ గారు జోడించారు. రాష్ట్రాల్లో 93 వ సెక్షను పరిపాలన అంటే ఎలాంటిదో తాము స్వాధీనంగా ఎరగదుమనీ, ట్రిబ్యూనలులు అంటే ఎలా వుంటాయో కూడా తనకు బాగా రుచేసనీ, లంచగొండితనాలకూ, కోపానికీ, పక్షపాతాలకూ పనిచేసిన మామూలు కేసులు అంతకంటే పైన అప్పీలులేని ట్రిబ్యూనలులవారు విచారించడం జరుగుతున్నదనీ కూడా ఆయన చెప్పారు. [illegible] మామూలు తత్వాన్ని సంపూర్తిగా ఛిన్నాభిన్నం చేసి వేశారనికూడా ఆయన అన్నారు.

హైకోర్టువారు నియామకం చేయవట్టి ఉద్యోగులను పరీక్షచేయడంలో ప్రస్తుతం న్యాయం పెంతమాత్రమూ లేదనీ, ఆయా శాఖలు తమ తమ స్పెషల్ ట్రిబ్యూనలులను నియమించిన విధానమే సిద్ధాంతరీత్యా శుద్ధ తప్పనీ కుంజ్రూగారు చెల్లడించారు. అల్లర్లలో ఎంతమాత్రమూ నిమిత్తంలేని ఒక శాంతికేసు విచారణవిషయంలో భారత రక్షణచట్ట మందలి రెండవ ఆర్డినెన్సు నిర్వచించిన విధానాన్ని పట్టుకొని మంచి పద్ధతి సరిగా విచారించకుండా, దాంతోనే ముగించి పారవేసే యత్నం, ఎంత లేదన్నా కనీసం బర్మా ప్రజలలో నన్నా, జరిగిన సంగతిని పేర్కొంటూ, గర్హితమైన కేసుల విచారణ విషయంలో పరిపాలనాధికారులనే మేజస్ట్రేటులను నియమింప నియ్యడంవల్ల వచ్చే ప్రమాదమేమిటో ఇది స్పష్టంగా సూచిస్తున్నదని కుంజ్రూగారు వివరించారు. ఫెడరల్ కోర్టు వారి తీర్పులన్నిటినీ తోసిరాజుచేస్తూ, 1942 నాటి రెండవ ఆర్డినెన్సు క్రమవిరుద్ధ కానే కాదని తమధ్యక్షుని ప్రకటించిన సంగతిని ఆయన జ్ఞాపకం చేశారు.

యుద్ధశాఖకు సంబంధించిన చెట్టినెంటు కల్నలు బెయర్ గారు ప్రసంగిస్తూ, ఒక వేళ తమాషా జరగడానికి కొంతకాలం పట్టితే పట్టవచ్చునని కాని, తమనియమం ప్రభుత్వంవారు సానుభూతితో సావధానంగా చిత్తగిస్తున్న సంగతిమాత్రం నిజమనీ చెప్పారు. అందుమీదట దలాలుగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

విదేశాలలో భారతీయుల హక్కులు

భారత ప్రభుత్వాలకన్నీ, కలసవేశాలూ అధిని వేశదేశాలూ రక్షిత రాజ్యాలతాలూకు ప్రభుత్వాలకున్న సర్వ ఆధిపత్యమైన ఒడంబడికలను జపించి పైదేశాలలో నెలకొని పోయియున్న భారతీయుల హక్కులను సక్రమంగా రక్షించి కాపాడడానికై తగు చర్యలు తీసుకోవలసిందిగా గవర్నరు జనరలుకు సిఫారసు చేస్తూ పి. యన్. సప్రూగారు ఒక తీర్మానం ప్రతిపాదించారు.

చైనాతోపాటు ఆసియామీద కూడా సంయుక్తనాయకత్వాన్ని కాంక్షించిన భారతదేశం ఈ తీర్మానంలో పేర్కొన్నట్టి యావద్దేశాలతోనూ, భారతజాతీయులు నివసిస్తున్న ఆ దేశాలన్నింటితోనూ రాజకీయ సంబంధాలు ఎందుకు నెలకొల్పుకోవలెనో సప్రూగారు పూర్తిగా విశదీకరించారు.

"దక్షిణాఫ్రికాను నేను కావలెననే ఇందులో చేర్చలేదు. కారణమేమిటంటే? నాముట్టుకు నాదృష్టిలో దక్షిణాఫ్రికావారు అటు జర్మనులకుగాని, ఇటు జపానువారికిగాని యెందునా తీసిపోని వారుగా నాకుకనిపిస్తున్నారు. హిట్లరు ముసోలినీలు యెంతటి కర్కోటకులో జనరల్ స్మట్సు, డాక్టరు మలాన్‌గార్లు కూడా అంతటి కర్కోటకులేనని నేను భావిస్తున్నాను. మనకే గనక అధికారముండినట్లయితే వారినేనాడో మూటగట్టి పారవేసివుందుము. యూదులను నానా హింసలూ పెట్టుతున్న జర్మనులకూ, భారతీయులను చిత్రహింసలు పెట్టుతున్న దక్షిణాఫ్రికావారికిని కర్మత్వాసమేమీ కానుకనబడడంలేదు. దక్షిణాఫ్రికావాడు పేరుపెట్టడానికి లోబడ్డ ప్రాణిగా మారే వరకున్నూ, తతిమ్మా మానవజాతులు వారి వలెనే భారతీయులకూడ ఆత్మహక్కులకును ఆత్మ సౌకర్యాలకును సర్వథా పాత్రులే అని వారికి గట్టిగా తెలియజెప్పినవాడా సంగతి స్పష్టంగా ప్రకటించేవరకున్నూ వసేమిరా వానితో ఒడంబడిక ప్రమేయమూ పెట్టుకోను; మరతులకూ దిగను." అని ఆయన బల్లగుద్ది చెప్పారు.

ఇండియాకు బ్రిటను ఎగుమతులు

తమ యుద్ధానంతర ప్రణాళికల నిర్వహణ సందర్భంలో కామన్సు సభయందు సర్ జాన్ అండర్సనుగారు చేసిన ప్రసంగంలో ఉదాహరించబడినట్టి బ్రిటనుతాలూకు నూడిపరుకుల ఎగుమతి దిగుమతుల అభివృద్ధి భారతదేశపు ఖర్చుమీద జరగకుండా చేయడానికై ప్రభుత్వంవారు ఎలాటిచర్య తీసుకోదలిచారో చెప్పమని రాజా యువరాజ దత్తసింగుగారు అడిగారు.

అందుకు వాణిజ్యశాఖ కార్యదర్శి జానుచంద్రగారు ఇలా జవాబిచ్చారు: "యుద్ధానంతర వాణిజ్యపతి కార్యక్రమంలో ప్రభుత్వంవారు భారతదేశపు ఆర్థికలాభ ప్రయోజనాలను సర్వదా మనస్సులో అగ్రస్థానాన పెట్టుకొనే నిర్ణయిస్తారని గౌరవనీయ సభ్యులు గట్టిగా నమ్మవచ్చు."

నేటి కౌన్సిలు సభ్యులు మళ్ళీ 18 వ తేదీ మధ్యాహ్నం సమావేశమవుతారు.

యుద్ధానంతర భారత నౌకావ్యాపారము

భారత ప్రభుత్వ విధానము

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 8: యుద్ధానంతరము భారతదేశపు వ్యాపారవిధానమును విచారించుట కేర్పరుపబడిన కమిటీ సభ డిసెంబరు 7 తేదీన బొంబాయిలో జరుగును. ఈ దేశమునకు వ్యాపార నౌకాదళము నేర్పరుచు నుద్దేశ్యమును మనమునందిడుకొని యుద్ధానంతర భారతనౌకావ్యాపార విధానమునకు సంబంధించిన సమస్యలను కమిటీవారు విచారించెదరు. కేవలము కోస్తావాణిజ్యమును మాత్రమే గాక బర్మా భారతదేశముల మధ్యనూ, భారతదేశము తూర్పు ఆఫ్రికా మున్నగు దేశములమధ్యను వాణిజ్యమును పెంపొందింప భారత ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారని తెలియుచున్నది.

ఆస్ట్రేలియాకు భారత పారిశ్రామికుల రాయబారము

ఆస్ట్రేలియాకు భారత పారిశ్రామికులతోకూడిన ఒక రాయబారవర్గమును పంపుమనుచు ఇండియా ప్రభుత్వమువారు విచారించుచున్నారని తెలియుచున్నది. ఆస్ట్రేలియా వర్తకులతోనూ, పారిశ్రామికులతోనూ కూడిన రాయబారవర్గమును ఈ దేశమునకు రప్పించు ఉద్దేశ్యముగూడ ఈ సూచనలో అంతర్భాగముగా నున్నది. యుద్ధసమయములో ఆస్ట్రేలియా భారతదేశములమధ్య వ్యాపారము చాల హెచ్చినది. ఆస్ట్రేలియా ఈ దేశమునకు యంత్రసామగ్రిని, సరుకులను పంపగల స్థితిలోనున్నది. ఇంతియగాదు పాలనుండి మీగడ, వెన్నతీయుట, ఉన్ని పరిశ్రమ, నౌకా నిర్మాణ పరిశ్రమ మున్నగు విషయములలో భారతవిద్యార్థులకు విద్యాబోధన సౌకర్యములు గావించుస్థితిలోగూడ నున్నది. ఆస్ట్రేలియా రాజ్యాంగవిధానము అనేక విషయములలో భారత రాజ్యాంగ విధానమును పోలియున్నది. భారత పారిశ్రామికుల రాయబారము ఆస్ట్రేలియా వెళ్లుటయు, తిరిగి ఆస్ట్రేలియా పారిశ్రామికుల ఈ దేశము వచ్చుటయు ఉభయదేశములకు లాభదాయకమని యిచ్చట చెప్పుచున్నారు.

హిందీప్రచారకసభ రజతోత్సవం

మదరాసు, నవంబరు 10: దక్షిణభారత హిందీప్రచారకసభ రజతోత్సవము 1945 మార్చిలో జరుగుతుందనీ, రజతోత్సవ విజయానికి హిందీ అభిమానులంతా తోడ్పడాలని ప్రధానకార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.

ప్రకటన

సిబజాల్, సారిడాన్ అమ్మకము విషయమై గవర్నమెంటువారికి వ్రాయడమైనది. వారిజవాబు త్వరలోనే ప్రకటింపబడును.

కెమిస్ట్సు అండ్ డ్రగిస్టు అసోసియేషన్, మద్రాసు.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫిన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

కావలసినంత బట్టవుంది

మీ అవసరాలకు కావలసినంత బట్టవుంది. కాని, అవసరాన్నిమించి కొనవద్దు. అల్లా చేస్తే ఇతరులకు అడ్డమవ్వడమే కాకుండా, దొంగవర్తకులకు ప్రోత్సాహమిచ్చిన వారవుతారు. దొంగవర్తకులు అధికలాభాలకోసం ఎప్పుడూ సరుకు లేదంటూ, మీరు ఎక్కువ ధర యివ్వేటట్టు ప్రయత్నిస్తూ వుంటారు. ఏమయినా సరే గవర్నమెంటు కంట్రోలు ధరలకంటె ఎక్కువ యివ్వవద్దు. సాధారణంగా కంట్రోలుధరలు బట్టలమీదనే ముద్రకొట్టి వుంటాయి. లేదంటే, గవర్నమెంటు కంట్రోలు ధరపట్టికను చూపమని షాపు యజమానిని అడగండి. వారు చట్టం ప్రకారం మీకు ఈ జాబితాను చూపించి తీరాలి.

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన.

AAA 1376

CONTROL



రాకల్ డీలర్సు:—
ది జనరల్ యిలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
మ్యాన్షన్ హౌస్, మౌంటురోడ్, మద్రాసు.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.
మిలిటరీ సర్వీసులవల్ల నివిలియను సప్లయిలకు అవకాశములేనందుకు విచారించుచున్నాము.

స్వార్థు చేయుటకు & లైటుకు

మంచి కాంతి : నాణ్యమైన రకం : : చౌక ధరలు : : :

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిష్టర్డు)

అన్ని సైజులలో	¼. 1. ½ & ¾	సైజు	100	కొనుటకు	రు.	20/-
తగ్గింపురేట్లు.	2½. 3. 4 & 5	..	100	..	..	15/-
	6. 7. 8. 9 & 10	..	100	..	..	13/-
	11 to 20	..	100	..	..	12/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,
జాయలర్, : : తిరుచినాపల్లి.



పరమూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం.
దక్షిణఇండియా

కృష్చెన్ బాబును ండి నేర్చుకొనండి . . .

అతనితత్వం మీకు జయం కలిగిస్తుంది

"అనుసరించడం చాల సులభం" అని కృష్చెన్ బాబు చెపుతున్నాడు. ఆ కృష్చెన్ నిత్య మోతాదు తీసికొని శరీరంలోని నిర్మాణం సరిగా పనిచేసేటట్లుగా వుంచుకోండి. కృష్చెన్ పదుచుదనపు జీవశక్తులను ప్రసాదిస్తుంది. శరీరానికి మెదడుకు పటుత్వము చేకూరుస్తుంది. దానివల్ల మీకు 'కృష్చెన్ తత్వం' యేర్పడుతుంది. వ్యాపారంలోను, సాంఘీకజీవితంలోను విజయసాధనకు హేతుభూతమైన వుత్సాహం, బలం లభిస్తుంది. మూత్రపిండములను శుభ్రపర్చి కృష్చెన్ సాల్టు కాలేయమును చక్కపరచును. అందువల్ల వివిధ జబ్బులు రాకుండ శరీరం వజ్రతుల్యమవుతుంది అది కెమిస్టు లందరిదగ్గరు, స్టోరుల లోను దొరుకుతుంది.

KRUSCHEN

ఆ కృష్చన్‌తత్వం అలవరచుకోండి!

త్వరలో విడుదల

మానవసేవయే మాధవసేవ
స్వధర్మమే భగవదారాధన

ఈ సాధువు భగవంతుని విషయములో యితరులకంటె భిన్న దృక్పథము కలిగినవాడు.

Mali

భక్తమాలి

నటించినది -మాస్టర్ కృష్ణారావు, అమీర్ కర్నాటకి, బేబీనలిని

తప్పక చూడవలసిన చిత్రము.

ఇతడు స్వయంకృషి, కాయకష్టముతో భగవంతుని ఆరాధించి యితర కృత్రిమభక్తులను తిరస్కరించినాడు.

మెట్టు ప్రాంతాన మిత్ర పురోగమనం

మరికొన్ని పట్టణాలు వశం

పారిస్, నవంబరు 9: జనరలు పాటెన్ సేనల దాడులు నిఖరతతో అభివృద్ధిగాంచుచున్నవి. చాలా వరకు అన్ని రోడ్లలో 2 మైళ్ల వరకు మిత్రబలాలు పురోగమించియున్నయి. కొన్ని స్థలాలలో 3 మైళ్లు పురోగమనం సాగినది పాంట్ ఏముసాన్ తూర్పున 10 మైళ్లలో యీ ముట్టడులు ప్రారంభమైనవి.

మిత్రబలాలు మెట్టు ఉత్తరాన యీ వారం ఉదయం మోసెల్లీ నదిదాటి 2 కొత్త స్థావరాలు యేర్పరచుకొన గల్గెను. వేకువజామున జరిగిన దాడిలో మిత్రకాల్బలాలు సీల్లేనదిదాటి మెట్టుకు దక్షిణంగా 10 మైళ్లలో నుండే చెమ్నాటో అను స్థలం పట్టుకొన్నవి.

మెట్టు ఉత్తరాన మిత్రసేనలు కొద్దిగా పురోగమించినయి. ఇక్కడ మోసెల్లీ యొక్క ఒక ఉపనదిని మన సేనలు దాటినవి. జనరలు పేటన్ సేన లిపుడు ప్రబల శిబిరమగు మెట్టుకు ఉత్తరంలోను దక్షిణమునను దెబ్బతీస్తున్నయి. ఇటీవల మిత్రవశమైన బర్గుప్రదేశాన మిత్రదాడులు పురోభివృద్ధిగాంచెను.

మెట్టు ప్రాంతాన జరిగిన విజృంభణలో మరి 9 పట్టణాలు మిత్రసేనల వశమైనవి. టాంకుదళాలు 4 మైళ్లు ముందుకు నడిచి ఈ రాత్రికి నాన్సీకి 14 మైళ్లు యీశాన్యమునగల డెల్మే అను పట్టణం సమీపంలో యుద్ధం చేస్తున్నాయి. వెనుక వెయింటోలో వద్దను కేన్ వద్దను మిత్రసేనలు చొచ్చుకొనిపోవుటకు ముందుగా మిత్రవిమానాలు ఏరీతిని శత్రులక్ష్యాలను అతిదారుణంగా ధ్వంసం చేశాయో అదేరీతిని 1300 బాంబర్లకు పైగా యిపుడు మెట్టు ప్రాంతానకూడా శత్రుస్థావరాలను ధ్వంసం చేసి మెట్టుసేనలకు తోడ్పడుచున్నవి. 50 మైళ్ల రంగంలో శత్రులక్ష్యాలు యీ భీకర దాడులకు గురియగుచున్నవి.

మోయర్‌డిక్ వంతెనపట్ల తీవ్రపోరాటం

వాల్పెరన్ దీలో లోవెన్‌బోల్డను అను స్థలమును మిత్రబలాలు పట్టుకొనగల్గెను కొన్ని స్థలాలలో మాత్రం శత్రువు ప్రతిఘటిస్తున్నాడు శత్రువు పోరాడుతూ సాగుచున్నది. మోయర్‌డిక్ వంతెన సమీపంలో భీకరపోరాటం జరుగుచున్నది.

జనరలుహోడ్జి 1 వ సేన ఏకెన్ ఆగ్నేయమున వోసెనాక్, షెమిడ్‌బోమర్‌షీడ్ అను పట్టణాల మధ్య త్రికోణంలో ఒక చిన్నదాడి మొదలుపెట్టెను. హార్టుజెన్ నైఋతిని అడవిలో ఒక చిన్న తిరుగుదాడి తిరగగొట్టబడినది.

హాలెండులో మంచు ప్రారంభం

హాలెండులో యీ దినం మొదటి శీతాయంగా మంచు పడటం ప్రారంభమైది అయిదు నిముసాలు మంచు కురిసిన తరువాత వానపడెను. అయినప్పటికీ యీ పరిస్థితిలో సయితం అమెరికను సేనలు ఏకెన్ ఆగ్నేయంలో వోసినాక్ ప్రాంతాన అతి భీకరంగా పోరాడుచున్నయి వోసినాక్‌లో కొంతభాగం జర్మనుల చేతుల్లోను కొంతభాగం మనసేనల చేతల్లోను ఉందని ఒక అధికారి యీ దినం చెప్పెను.

(రాయిటరు)

భారతదేశంలో అధికచలామణి

భవిష్యత్తు విషయమై ఎమెరీ భయము

లండన్, నవంబరు 9: కామన్సుసభలో కార్మికపక్ష సభ్యుడగు సోరెన్సన్ గారు ఇండియామంత్రిని ఈ క్రింది విధముగా ప్రశ్నించెను: ఆంగ్లసైన్యములు, అమెరికను సైన్యములు పెరిగిపోవుటవల్ల భారతదేశములో చేలామణిని హెచ్చింపవలసివచ్చెను. ఇట్లు హెచ్చించుటవల్ల కలిగిన ఫలితములు సంపూర్ణముగా విచారింపబడినవా? ఇందువల్ల యేర్పడిన ఆర్థికసమస్యను పరిష్కరించుటకు యెట్టి చర్యలు గైకొనబడెను?

ఎమెరీగారు: భారతదేశము యొక్క ఆర్థికభారమును హెచ్చించిన అనేక కారణార్థములలో ఆంగ్ల అమెరికను సైన్యముల పెరుగుదల ఒకటియని నిస్సంశయముగా చెప్పవచ్చును. ఈ భారమును తగ్గించు చర్యలను ఇండియా ప్రభుత్వమువారును, బ్రిటిషు ప్రభుత్వమువారును చాలకాలమునుండియు గైకొనుచుండిరి. భారతదేశములో రవాణాసాధనములు, గనులకు కావలసిన యంత్రపరికరములు, ఆహారధాన్యములు, ప్రజలు సాధారణముగా ఉపయోగించు వస్తువులు మున్నగు వానిలో నేవడిని కొరతను తొలగించుటకు ప్రయత్నము జరిగెను. గడచిన సుమారు ఒక సంవత్సరమునుండి యేర్పడిన స్థితిత్వములవల్ల ఈ ప్రయత్నములు ఫలించుటకు స్వస్తిపడుచున్నవి.

సోరెన్సన్‌గారు: ఈ విషయములో ప్రజలు సుగారు భవిష్యత్తు విషయమై చాల భయపడుచున్నారను విషయమును ఎమెరీగారు గ్రహించుచున్నారా? రాబోవు మాసములలో అధిక చలామణి నివారించుటకు ఆయన యికను చర్యలు గైకొనడా?

ఎమెరీగారు: భవిష్యత్తు విషయమై నేను గూడ భయపడుచునే యున్నాను; నేను గూడ ఆందోళన పడుచునే యున్నాను. ఈ కష్టమును తొలగించుటకు మేము చేయగలిగినదంతయు చేయుచున్నాము.

లోర్డ్ గేటుగారు: (కాన్సర్వేటివ్): ఈ దేశమును డి భారతదేశమునకు యింకను యెక్కువగా ఎగుమతులు పంపుటయే సమస్యాపరిష్కారమునకు సరైన మార్గమని ఎమెరీగారు గ్రహించుట లేదా?

ఇందుకు ఎమెరీగారు సమాధానము చెప్పలేదు.

పెళ్లికొడుకుకు కట్నాలు

హెచ్చురేట్లు: చాటుబేరాలు

కరాచీ, నవంబరు 8: సింధు రాష్ట్రములో పెళ్ళికుమారుని కట్నం రూ 100 లకు మించకూడరాదని ప్రభుత్వ శాసనములో నిర్ణయించారు. కాని యీ చట్టానికి విరుద్ధంగా దొంగచాటుగా రూ 15 వేలు మొదలు రూ 25 వేలు వరకు పెళ్ళికొడుకులు బ్లాకు మార్కెటు వ్యాపారస్థులవలె కట్నాలు పుచ్చుకొనుచున్నారని సింధురాష్ట్రములోని హైదరాబాదు నగరంనుంచి వార్తలు వచ్చాయి

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

సరస్వతి—"భక్త పోతన"
క్రౌన్—"దాసి అమ్మాయి"
పారగన్—"ప్రాంబాజ"
బ్రాడ్వే—"బగదల ప్రతాపన్"
కినిమా సెంట్రల్ } "హరిదాసు"
కృష్ణ ప్రభాత్ }
గయిటీ—"ప్రభావతి"
సెలెక్టు—"బారీ - బాత్"
సాగర్—"టఖ్‌దీర్"
వెల్లింగ్టన్—"శాల్మా"
స్టార్—"ఇసారా"
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్— Hit Parade of 1943
మినర్వా—They All Kissed the Bride
రాక్సీ—Jungle Book
న్యూగ్లోబ్—The Jungle Princess
వెస్టెండ్—In Our Time

మదరాసు రేడియో

నవంబరు 11 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 సి. లక్ష్మీకాంతం (మురళి) మ॥ 1-40 రికార్డులు, మ॥ 2-10; సా॥ 5-30 జి. ఆర్. పరమశివన్. మ॥ 3-0 రికార్డులు. రా॥ 7-15 ఆర్. జయలక్ష్మి, సి. ఎస్. రాధా, రా॥ 8-0 మురిరి సుబ్రహ్మణ్య అయ్యర్. రా॥ 10-0 యూరోపియను సంగీతపురికార్డులు.

మదరాసు 2. (60-98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 గీతావళి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 10:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగులు) గ్రోత్తరకం మెషిన్‌పప్పు రిటాయిను వెం 62-0-0 62-4-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంది 500 పౌను గలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో నహా 157-0-0 158-0-0 ఇంకాయనూనె 38 పౌను గల డబ్బా 1 కి 19-1-9 కొబ్బరి కాయలు (ఏలేశ్వరరకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0; 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

వత్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (ఎల్లరదర) 44-8-0 పెట్లాలంగాడు తులం 63-8-0. సీమవెండి తులము 100 కి (రెడి) 115-8-0 తులం వెండి 1 కి 1-3-0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు వస్తుమార్కెటు

న్యూయార్కు, నవంబరు 9

న్యూయార్కు పత్తి: డిశెంబరు 21.73, 21.73 జనవరి 21.71 / 21.71 మార్చి 21.85 / 21.85 మే 21.88 / 21.89 జులై 21.67 / 21.67 అక్టోబరు 20.95 / 20.97 డిసంబరు 20.90 / 20.93 జనవరి 20.82 / 20.82 మార్చి 20.75 / 20.80.

మిడ్లింగ్ హోజరు	22.25
డిశెంబరు (గరిష్టదర)	21.77
(కనిష్టదర)	21.71

డిసంబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.72
నిన్న ..	21.64
నేటి ముగింపు వెం	21.73
నిన్న ..	21.67

బొంబాయిలో 17 వారాల్లో మూడులక్షలు గడించిన మహత్తర చిత్రం.

చంద్రా ఆర్టు ప్రొడక్షన్‌వారి

మనోరమ

స్టారింగు
శ్రీలంచిట్నీసు, ఈశ్వరలాల్, చార్లీ మొదలైనవారు
దర్శకత్వం:
జయంత్ దేశాయి

ఇప్పుడు హైదరాబాదులో 3-వ వారము మైసూరులో 5-వ వారము

ఒకేసారి విడుదల

24—11—44 శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెసు — బెజవాడ.
24—11—44 శ్రీ మినర్వా టాకీస్ — కాకినాడ.

గుడ్‌విన్ పిక్చరు కార్పరేషన్‌వారి విడుదల.

శోచనీయమైన విషయము.

కోటా, తదితర నిర్బంధాలవల్ల వైద్యులకు, ప్రజలకు ఏంజియర్సు ఎమల్షను Angler's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా శాయశక్తులా పాటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధ పరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

వర్తకులను నిందిందవద్దు—వారు మా సరకులలోపేగాకుండా, యితరసరకుల లోటునుకూడా భరించవలసిన. 'ఏంజియర్సు ఎమల్షన్' 'Angier's Emulsion' సరఫరాలను పొందటానికి, మూసవ మూతుకు చేయగల్గిందంతా వారుచేశారంటే, మీరు నమ్ముతారని యెంచుతాము. యుద్ధవతిబంధకముల వలన నష్టములు మితపరుపబడినవి.

ANGIER'S Emulsion

2-వ వారము — సరస్వతీ టాకీస్ — 11-11-44 శనివారంనుండి

వాహినీవారి

భక్తపోతన

నటించినది నాగయ్య, మాలతి

శని, ఆదివారాలు 3 ఆటలు, మ॥ 2-30, సా॥ 6-0, రా॥ 9-30 గం॥లకు
ఇతరరోజుల్లో 2 ఆటలు, సా॥ 6-0, రా॥ 9-30 గం॥లకు

స్టీమర్ మార్కు

తేయాకు కాఫీ

రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినది.

అన్ని చోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET,
MADRAS. G. P. S

కాళీ సీసాలు

హంస ఆకారములో సీరాబుడ్లు, పవాసీసాలు, మందు సీసాలు, పామేడ్ స్నో, హెయిర్ ఆయిల్సు మొదలైన వాటి సీసాలు అన్ని రకములలో దొరకును. వివరములకు:

జనరల్ యేజన్సీస్,

శిల్వర్ జూబిలీ పార్కు రోడ్డు, బెంగుళూరుసిటీ.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, రెగ, నరాలు వ్రాగుటకు, గ్యారంటి చికిత్స: కాలిబలాగు ఉచితము. జి. వి. రెడి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

కిట్టు షేకలు ప్లేకార్డు గ్రోసు రూ. 48/-
సుపీరియర్ ఆర్టుకార్డు రూ 84
వివరములకు:
Dnyan Sagar Litho Press, Bombay 4.

Edited, Printed & Published by S Sambiu Prasad, at the Andhra Patrika Press, No 7, bambu Chetty Street, G. T, Madras

పక్షిరాజు వారి

జగతంప్రతాపన్ (తమిళం)

తమిళనాడులో దిగ్విజయమొనర్చి ఆంధ్రదేశములో ప్రవేశించినది.

ఇప్పుడు క్రిక్కిరిసిన ప్రేక్షకులకు దిగువకేంద్రములలో 2-వ వారము చూపబడుచున్నది.

లక్ష్మీ టాకీస్—బెజవాడ.
జయ టాకీస్—రాజమండ్రి.

ఇతరకేంద్రములందు త్వరలో విడుదలచేయబడును.

హెడ్డాఫీసు: జయమాన్షన్సు, పి. టి. మదరాసు. } ఆంధ్ర, దక్షిణమండలములకు, హైదరాబాదు, ఉత్తర హిందూస్థానమునకు, డిస్ట్రిబ్యూటర్లు. నరసూ పిక్చర్సు సర్క్యూట్ { బ్రాంచి: గాంధీనగర్, బెజవాడ.

T.V.M. P.S.M.Co